విశాఖపట్టణం
బుధవారం 8 ఏప్రిల్ 2026

For a pure tomorrow..

# జయ జయహే

jayajayahey.in | సంపుటి: 9 | సంచిక: 74 | వెల: రూ.5/- | పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## అక్రమాల శాంతి..!

రూ. 50 కోట్ల పైనే అక్రమాస్తులు

భారీగా స్థిర, చర ఆస్తులు

దేవాదాయ అధికారిణి శాంతి తంత్రం

షార్ట్ టైమ్‌లోనే భారీగా ఆస్తులు సంపాదన

ఏసీబీ తనిఖీల్లో బట్టబయలు



2

# రీ ఓరియంటేషన్.. రీ స్ట్రక్చర్..!

విద్యావ్యవస్థలో సమూల మార్పులు రావాలి

ర్యాంకింగ్స్‌లో పెరగాల్సిన అవశ్యకత ఉంది

ఉన్నత విద్యాశాఖ మరింత యాక్టివ్ కావాలి

సీఎం చంద్రబాబు నాయుడు హితవు



(అమరావతి - జయజయహే)

ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న పథకాలు, కార్యక్రమాలను పక్కా ప్రణాళికలతో అమలు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతోపాటు.. సంతృప్తి కలిగించే రీతిలో సేవలు అందించినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే విషయంలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఆదేశించారు. మంగళవారం ఆర్టీజీస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... ఈ ఏడాదిలో మరోసారి సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఆ దిశగా గృహ నిర్మాణ శాఖ వేగంగా పనిచేయలని మార్గనిర్దేశం చేశారు. టిడ్కో ఇళ్లు కాకుండానే మరో 5 లక్షలకు ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసే విషయంలో ఎక్కడా ఆలస్యం కాకూడదని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా తాము ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. లబ్ధిదారుల్లో సంతోషం వ్యక్తమవుతోందని.. ఇది కొనసాగాలని అన్నారు. ఇళ్ల నిర్మాణంతోపాటు ఇంటి స్థలాల పంపిణీ ప్రక్రియను వీలైనంత త్వరగా ..మిగతా 2లో

## 31 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్

రూ. 39,436.84 కోట్ల విలువైన ప్రతిపాదనలకు ఓకే

ఎస్ ఐ పి బి లో

సీఎం చంద్రబాబు పచ్చజెండా

3



## మహిళలపై ఆంక్షలు సరైనవే

మత విశ్వాస అంశాలు న్యాయ సమీక్షకు అతీతం

అన్ని మతాలను గౌరవించాల్సిందే

శబరిమల ఆలయంలోకి మహిళ నో ఎంట్రీ సమ్మతమే

కేంద్ర ప్రభుత్వం స్పష్టీకరణ

ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:

శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై ఉన్న ఆంక్షలను కేంద్రం సమర్థించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసానికి సంబంధించినదని పేర్కొంది. ఈ ఆంక్షలు మత స్వయం ప్రతిపత్తి పరిధిలోకి వస్తాయని, న్యాయ సమీక్ష పరిధికి అతీతమైనవని స్పష్టం చేసింది. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళ ప్రవేశంపై కేంద్రం వైఖరిని సుప్రీంకోర్టుకు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా తెలియజేశారు. "మనం అన్ని మత విశ్వాసాలను గౌరవించాలి. ప్రతీ విషయం ..మిగతా 2లో

# ప్రతీ ఇంటికి సురక్షిత తాగునీరు

నీటి సంరక్షణ ప్రతీ ఒక్కరి బాధ్యత

జూలై 14 వరకు స్పెషల్ డ్రైవ్

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపు

(అమరావతి - జయజయహే)

"నీరు లేనిదే జీవం లేదు. జల వనరులను కాపాడుకోవడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు. అది మనందరి సామాజిక బాధ్యత" అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. నీటి సంరక్షణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవాళ్టి నుంచి జులై 14 వరకు 100 రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్‌ను చేపడుతున్నట్లు ఆయన ప్రకటించారు. గ్రామీణ తాగునీటి వ్యవస్థలపై అధికారులకు ఆయన కీలక దిశానిర్దేశం చేశారు. విజయవాడ నగర శివారు కానూరులో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ కార్యాలయం ఉంది. ఈ కార్యాలయంలో ఒక కీలక వర్క్‌షాప్ జరిగింది. 'గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థలో జలవనరుల స్థిరత్వం' అనే అంశంపై ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారులు, నిపుణులు, ..మిగతా 2లో




## ఈసారి వర్షపాతం తక్కువే

తీవ్రంగా ఎల్ నినో ప్రభావం

94 శాతం మాత్రమే వర్షపాతం

ఖరీఫ్ సీజన్‌లో రైతులకు కష్టాలే

వాతావరణ సంస్థలు అంచనా



2



## పెండింగ్‌లో క్రిమినల్ కేసులు

కొత్త అఫిడవిట్‌లో పేర్కొన్న విజయ్

రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

2026 అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగుతున్న స్టార్ హీరో, టీవీకే అధినేత విజయ్ సంచలన విషయం బయటపెట్టారు. తనపై రెండు క్రిమినల్ కేసులు పెండింగ్లో ఉన్నట్లు తాజా అఫిడవిట్లో స్వయంగా ప్రకటించారు. తమిళగ వెట్రి కజగం పార్టీని స్థాపించి రాజకీయాల్లో వేగం పెంచిన ఆయన ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం పార్టీ గుర్తింపు, ఇతర లాంఛనాల కోసం ఈ కొత్త అఫిడవిట్‌ను సమర్పించారు. ఇందులో తన వ్యక్తిగత, న్యాయపరమైన వివరాలను పొందుపరిచారు. ఇప్పటివరకు వివాదరహితుడిగా, క్లీన్ ..మిగతా 2లో

## మీ ఇంటికి వస్తే ఒక నీతి.. పక్కింటికి వస్తే మరో నీతా?

వైయస్సార్సీపీ నేతల భార్యలను కించపరిస్తే.. ముఖ్యమంత్రి మద్దతా?

పవన్ కళ్యాణ్.. నాడు మీరు ఇదే ఆంధ్రజ్యోతి వద్ద ధర్నా చేయలేదా?

శాంతియుత నిరసన చేస్తే 'రౌడీ మూకలు' అంటారా?

అసభ్యకర వ్యాఖ్యలకు తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలి.

భార్యకు, సోదరికి తేడా తెలియని భాషతో పత్రికా అరాచకమా?

మండిపడ్డ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ



విశాఖపట్నం, ఏప్రిల్ 7, జయ జయహే

పత్రికా స్వేచ్ఛ పేరుతో ఆంధ్రజ్యోతి రాధాకృష్ణ వైయస్సార్సీపీ నేతల కుటుంబ సభ్యులను, మహిళలను ఉద్దేశించి చేసిన అసభ్యకర వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరమని శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మండిపడ్డారు. మంగళవారం ..మిగతా 3లో

## ఉద్దేశ్యపూర్వకంగా దాచి పెడతారా

సమాచారాన్ని కప్పిపుచ్చడం కదరదు

రైల్ నీర్ స్కామ్‌పై సీఐసీ సంచలన నిర్ణయం




2

## టూరిజంకు రుషికొండ

అంతర్జాతీయ గ్రూపునకు అప్పగించే యోచన

ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా ప్లాన్

10న జరిగే కేబినెట్ భేటీలో కీలక నిర్ణయం



3

# రీ ఓరియంటేషన్.. రీ స్ట్రక్చర్..!

**మొదటి పేజీ తరువాయి...**

ప్రారంభించాలని సూచించారు. సుమారు 2 లక్షల మంది ఇళ్ల స్థలాలు కోరినట్లు సర్వేలో తేలిందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాన్ని ఎంత వేగంగా చేపడుతున్నారో.. ఇళ్ల స్థలాల పంపిణీని కూడా అదే స్థాయిలో చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని మార్గనిర్దేశం చేశారు. ఇక వర్షాకాలంలో ఇసుక సరఫరాలో ఇబ్బందులు రాకుండా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఇసుకను ఉచితంగా ఇస్తున్నామని.. ప్రభుత్వానికి వచ్చే ఆదాయాన్ని వదులుకుంటున్నామన్నారు. రీచుల వద్ద, స్టాక్ యార్డుల వద్ద రవాణా పేరుతో కానీ... ఇతర పేర్లతో ఎక్కువ ఛార్జీలు వసూలు చేయడానికి వీల్లేదని హుకుం జారీ చేశారు. ఈ విషయంపై పటిష్ఠ నిఘా పెట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. కాలేజీ విద్యను మరింత పటిష్టంగా తీర్చిదిద్దాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా కాలేజీ విద్యను రీ-ఓరియేంటేషన్ చేయాల్సి ఉందని తెలిపారు. ఈ మేరకు అధ్యయనం చేయాలని, యూనివర్శిటీలతో నిత్యం అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ట్రెడిషన్ కోర్సులతో పాటు డిమాండ్ ఉన్న కోర్సులను, కొత్త కరిక్యులాన్ని ప్రవేశపెట్టేలా కసరత్తు చేయాలని నిర్దేశించారు. ఈ మేరకు కరికుల్యాన్ని రీ-స్ట్రక్చర్ చేసేలా చూడాలన్నారు. అలాగే యూనివర్సిటీల ర్యాంకింగులు కూడా మరింతగా పెరగాల్సి ఉందన్నారు. విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీతోపాటు... మిగిలిన యూనివర్సిటీలు కూడా ర్యాకింగులను మరింతగా పెంచుకోవాల్సి ఉందని సూచించారు. ఇదే సందర్భంగా హయ్యర్ ఎడ్యుకేషనల్ కౌన్సిల్ కూడా మరింత యాక్టివ్‌గా ఉండాలని.. ఈ మేరకు విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని నిర్దేశించారు. మధ్యాహ్న భోజన పథకం విషయంలో ఎలాంటి ఫిర్యాదులు కానీ... విమర్శలు కానీ రాకూడదన్నారు. శాప్ విభాగం తన యాక్టివిటీని మరింత పెంచుకోవాలని సూచించారు. 5కే రన్ వంటి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రజల్లో, యువతలో ఆరోగ్య రక్షణ పట్ల అవగాహన కల్పించేలా శాప్ చర్యలు తీసుకోవాలని




ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని.. ప్రజలకు వీటిపై అవగాహన కల్పించాలని సూచించారు. ట్రిపుల్ రైడింగ్ వల్ల ఎక్కువ ప్రమాదాలు, మరణాలు జరుగుతున్నాయని.. ఇలాంటి వాటిని నివారించాలని ఆదేశించారు. కఠినంగా నిబంధనలు అమలు చేయడానికంటే ముందు... ప్రజలను ఎడ్యుకేట్ చేయాలని సూచించారు. హెల్మెట్ వల్ల ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు తమ కోసమేననేది ప్రజలు అర్థం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. విద్యుత్, కేబుల్ తీగలు కిందకు వేలాడుతున్న కారణంగా అగ్ని ప్రమాదాలు జరిగి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని.. ఇలాంటివి ఇకపై జరగడానికి వీళ్లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పిడుగు పాటుకు ప్రజల ప్రాణాలు పోకూడదనే ముందస్తుగా అలెర్ట్ మెసేజ్‌లు పంపిస్తున్నామని...అయినా అక్కడక్కడా మరణాలు సంభవిస్తున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. టెక్నాలజీని వినియోగిస్తున్నామని... కానీ ప్రజల్లో దానిపై అవగాహన కలిగించేలా చేయకుంటే ఏం ఉపయోగం...? ఉంటుందని అన్నారు. ఫోన్లల్లో మెసేజీలు పెట్టడమే కాదని... క్షేత్రస్థాయిలో ఉన్న సిబ్బందిని అలర్ట్ చేయాలని సూచించారు. అలాగే ఫలానా టవర్ లోకేషన్ పరిధిలో పిడుగులు పడే ప్రమాదం ఉందని నెట్‌వర్క్ ద్వారా ప్రజలకు తెలియచేసేలా చూడాలని సీఎం ఆదేశించారు. ఈ సమీక్ష అనంతరం ఆర్టీజీఎస్ రూపొందించిన అవేర్2.0 మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అగ్నిమాపక శాఖ నూతన వాహనాలు, పరికరాలను అమరావతి పరేడ్ గ్రౌండ్ నుంచి జెండా ఊపి సీఎం చంద్రబాబు ప్రారంభించారు. రూ.252.93 కోట్లతో అగ్నిమాపక శాఖ ఆధునీకీకరణ చేశారని.. ఇందులో భాగంగా రూ.33.25 కోట్ల విలువైన వాహనాలు, వివిధ పరికరాలు అందుబాటులోకి ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. రూ.18 కోట్ల వ్యయంతో తొలిదశలో 25 అధునాతన అగ్నిమాపక శకటాలను ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. రూ.10 కోట్ల వ్యయంతో హై ప్రెషర్ పంప్‌లు కలిగిన 40 క్విక్ రెస్పాన్స్ వాహనాలను, రూ.2.49 కోట్లతో 50 ఇన్ ఫ్లేటబుల్ రబ్బర్ బోట్లు, రూ.2.08 కోట్లతో 30 బీఏ సెట్ కంప్రెసర్లను ప్రభుత్వం కొనుగోలు చేసిందని చెప్పారు. పరికరాలు, వాహనాల గురించి ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. కేంద్ర నిధులను సమర్థంగా వినియోగించుకున్న అధికారులను సీఎం అభినందించారు.

ప్రజల ప్రాణాలు కాపాడటానికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. రాజధానితో పాటు ఇప్పుడు ప్రధాన నగరాల్లో హై రైజ్ బిల్డింగ్‌లు నిర్మాణం అవుతున్నాయని.. వాటికి అనుగుణంగా అగ్నిమాపక శాఖ అన్ని విధాలా ఆధునిక పరికరాలు సమకూర్చుకోవాలని మార్గనిర్దేశం చేశారు. గతంలో అగ్నిమాపక విభాగంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా ఉండేవాళ్లమని...ఇప్పుడు మళ్లీ ఆ స్థాయికి రావాలని ఆకాంక్షించారు. విపత్తుల సమయంలో పొరుగు రాష్ట్రాలకు సహాయం చేసిన చరిత్ర ఉందని ప్రస్తావించారు. అన్ని సవాళ్లను అధిగమించి కేంద్ర పథకాలను, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సద్వినియోగం చేసుకుని బలోపేతం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రి వంగలపూడి అనిత, స్థానిక ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్, అగ్నిమాపక శాఖ డీజీ పీవీ రమణ, హోంశాఖ ముఖ్యకార్యదర్శి కుమార్ విశ్వజిత్, పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# ఈసారి వర్షపాతం తక్కువే

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

భారత్‌లో ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని ప్రైవేట్ వాతావరణ అంచనా సంస్థ స్కైమెట్ వెల్లడించింది. ముఖ్యంగా జూన్ నుండి సెప్టెంబర్ వరకు నైరుతి రుతుపవనాలు కొనసాగే వర్షాకాలం రెండో భాగంలో ఎల్ నినో ప్రభావం వల్ల వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని సంస్థ అంచనా వేసింది. ఈ 4 నెలల నైరుతి రుతుపవన కాలంలో దీర్ఘకాలిక సగటు వర్షపాతం 868.6 మి.మీ కాగా, ఇందులో కేవలం 94 శాతం మాత్రమే వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొంది. భారత వాతావరణ శాఖ విడుదల చేయనున్న అంచనా వివరాలపై ప్రభుత్వం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. వచ్చే వారం ఐఎండీ తన తొలి ముందస్తు అంచనాలను విడుదల చేయనుందని తెలిసిందే. భారత్‌లో ఏడాదిలో నమోదయ్యే వర్షపాతంలో దాదాపు 70 శాతం వరకు నైరుతి రుతుపవనాల ద్వారా సాధ్యమవుతుంది. భారత జిడిపికి వెన్నెముకగా ఉన్న వ్యవసాయ రంగానికి ఈ వర్షాలు అత్యంత కీలకమని తెలిసిందే. దేశంలోని మొత్తం జనాభాలో సగానికి పైగా ప్రజలు జీవనోపాధి వ్యవసాయంపైనే ఆధారపడి ఉంటుంది. రైతులకు అతిముఖ్యమైనది ఖరీఫ్ సీజన్ సీజన్. ఈ సాగు ప్రధానంగా జూన్, జూలై నెలల్లో మొదలవుతుంది. ఆ సమయంలో నైరుతి రుతుపవనాలు సమయానికి రావడం, అవి దేశ వ్యాప్తంగా త్వరగా విస్తరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సాధారణంగా జూన్ 1న లేదా తొలి వారంలో కేరళను తాకే రుతుపవనాలు, జూలై 15 నాటికి ఉత్తరాది సహా దేశమంతటా అన్ని రాష్ట్రాలకు విస్తరిస్తాయి.

**ఎల్ నినో ప్రభావం**

పసిఫిక్ మహాసముద్రంలో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా పెరగడాన్ని ఎల్ నినో అని వ్యవహరిస్తారు. ఈ ఎల్ నినో రావడం సాధారణంగా రుతుపవనాలను బలహీనపరుస్తుంది. అందుకు భిన్నంగా సముద్ర ఉపరితలం చల్లగా మారితే దాన్ని లా నినా అని అంటారు. లా నినా ఏర్పడితే వర్షపాతం పెరుగుతుందని భారత వాతావరణ శాఖ చెబుతోంది. కానీ ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం కనిపిస్తుండటంతో ఈ ఏడాది భారత వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడుతుందన్న నెలకొంది. అయితే వచ్చే వారం భారత వాతావరణ శాఖ విడుదల చేయనున్న అంచనా నివేదిక కోసం అటు వ్యవసాయ రంగంతో పాటు దానిపై ఆధారపడిన రంగాల వారు, కేంద్ర ప్రభుత్వం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి.

# పెండింగ్‌లో క్రిమినల్ కేసులు

**మొదటి పేజీ తరువాయి...**

ఇమేజ్‌తో ఉన్న దళపతి విజయ్ తనపై కేసులు ఉన్నట్లు అంగీకరించడం రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ రెండు కేసులు ఏ విషయానికి సంబంధించినవి, వాటి తీవ్రత ఎంత అనే దానిపై ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే ఎన్నికల నాటికి ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండేందుకే విజయ్ ఈ వ్యూహాత్మక అడుగు వేసినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ముందే పారదర్శకంగా వివరాలు వెల్లడించడం ద్వారా భవిష్యత్తులో ప్రత్యర్థి పార్టీలకు విమర్శించే అవకాశం ఇవ్వకూడదని ఆయన ముందు జాగ్రత్త పడ్డారు. ఇప్పటికే టీవీకే శ్రేణులు క్షేత్రస్థాయిలో ఎన్నికల పనులను ముమ్మరం చేశాయి. ఈ తాజా అఫిడవిట్ సమర్పణతో విజయ్ తన రాజకీయ అరంగేట్రానికి అధికారికంగా, న్యాయపరంగా అన్ని రకాల అడ్డంకులను తొలగించుకునే పనిలో పడ్డారని స్పష్టమవుతోంది. మరోవైపు అధికార డీఎంకే, ప్రతిపక్ష అన్నాడీఎంకే పార్టీలు విజయ్ తాజా ప్రకటనను నిశితంగా గమనిస్తున్నాయి. రాబోయే అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో ఈ పెండింగ్ కేసుల అంశాన్ని ప్రధాన ఆయుధంగా వాడుకునేందుకు ఆయా పార్టీల అధిష్టానాలు వ్యూహరచన చేస్తున్నట్లు తెలుస్తోంది. కేసులు ఉన్నాయన్న వార్త బయటకు వచ్చినా ఆయన అభిమానులు, పార్టీ కార్యకర్తల్లో ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. ఇవి కేవలం రాజకీయ కుట్రల్లో భాగంగా బనాయించిన కేసులే అని, వ్యవస్థపై పోరాడుతున్న తమ నాయకుడికి ఇవి సాధారణమే అని వారు బలంగా నమ్ముతున్నారు. ఇటీవల నిర్వహించిన టీవీకే తొలి రాష్ట్ర స్థాయి భారీ బహిరంగ సభకు లక్షలాది మంది హాజరై సక్సెస్ చేశారు. నేరుగా ముఖ్యమంత్రి పీఠమే లక్ష్యంగా పావులు కదుపుతున్న విజయ్ దెబ్బకు తమిళనాడులో దశాబ్దాలుగా ఉన్న ద్వంద్వ రాజకీయాలకు తెరపడేలా కనిపిస్తోంది. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఇప్పుడు దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. న్యాయపరమైన సవాళ్లను ముందుగానే అంగీకరించి, రాజకీయ రణరంగానికి సిద్ధమైన దళపతి విజయ్ అసలైన రాజకీయ పరీక్ష ఇక అధికారికంగా మొదలైంది.

# అక్రమాల శాంతి..!

**రూ. 50 కోట్ల పైనే అక్రమాస్తులు**

**భారీగా స్థిర, చర ఆస్తులు**

**దేవాదాయ అధికారిణి శాంతి తంత్రం**

**షార్ట్ టైమ్ లోనే భారీగా ఆస్తులు సంపాదన**

**ఏసీబీ తనిఖీల్లో బట్టబయలు**

**(విజయవాడ - జయజయహే)**

వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖపట్నం, అనకాపల్లి, ఎన్టీఆర్ జిల్లాల దేవాదాయ శాఖాధికారిగా చక్రం తిప్పిన సహాయ కమిషనర్ కళింగిరి శాంతిని ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. దేవాదాయ శాఖలో అత్యంత వివాదాస్పద అధికారిగా పేరు తెచ్చుకున్న ఆమెపై గత కొంతకాలంగా విచారణ జరుగుతోంది. విజయవాడ, తాడేపల్లిలోని ఆమె నివాసాల్లో జరిపిన సోదాల్లో భారీగా అక్రమాస్తులు గుర్తించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో పక్కా ఆధారాలు సేకరించిన అనంతరం, ఆమెను అదుపులోకి తీసుకుని ఏసీబీ కార్యాలయానికి తరలించారు. శాంతి నివాసాల్లో జరిపిన తనిఖీల్లో సుమారు 50 కోట్లకు పైగా విలువైన స్థిరాస్తుల పత్రాలు, భారీగా బంగారం, భారీగా నగదు లభించినట్లు ప్రచారం జరుగుతోంది. తన సర్వీసు కాలంలో అధికార దుర్వినియోగానికి పాల్పడి, బినామీల పేర్లతో భారీగా ఆస్తులు కూడబెట్టారని ప్రాథమిక విచారణలో గుర్తించారు. శాంతిపై ప్రధానంగా దేవాదాయ శాఖ ఆస్తులను పరిరక్షించడంలో వైఫల్యం, ఆలయాలకు నష్టం కలిగేలా వ్యవహరించడం , అధికార దుర్వినియోగం వంటి తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో ఒక కీలక వైసీపీ నేతకు అనుకూలంగా వ్యవహరించి, నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నట్లు విచారణలో తేలింది. ఈ అక్రమాలపై శాఖాపరమైన విచారణ జరిపిన అధికారులు, ఆమె ఇచ్చిన వివరణలు సంతృప్తికరంగా లేవని నిర్ధారించారు. వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వివాదాలు కూడా ఆమె అరెస్టుకు ఒక కారణంగా నిలిచాయి. మొదటి భర్త ఎం. మదన్ మోహన్ నుంచి విడాకులు తీసుకోకుండానే, పి. సుభాష్ అనే వ్యక్తిని రెండో వివాహం చేసుకోవడం ద్వారా ఏపీ సివిల్ సర్వెంట్ రూల్ 25 ను ఆమె ఉల్లంఘించినట్లు అధికారులు గుర్తించారు. దీనిపై ఆమెను గత ఏడాది ఆగస్టులోనే సస్పెండ్ చేయగా, తాజాగా ఆమెను సర్వీసు నుంచి తొలగించే ప్రక్రియ కూడా మొదలైంది. అక్రమాస్తుల కేసులో అరెస్టు చేసినా.. ఆమె హయాంలో జరిగిన భూ కేటాయింపులు, టెండర్ల ప్రక్రియ , ఇతర ఆర్థిక లావాదేవీలపై పూర్తిస్థాయి దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రతీ ఇంటికి సురక్షిత తాగునీరు

**మొదటి పేజీ తరువాయి...**

సంబంధిత విభాగాల ప్రతినిధులు ఈ కార్యశాలలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్‌ను పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతపురం జిల్లాలో నీటి ఎద్దడి ఎక్కువ. అక్కడ ఏకంగా 20 వేల బోరుబావులు నిరుపయోగంగా పడి ఉన్నాయి. కలెక్టర్ నిశాంత్ కుమార్ చొరవ తీసుకుని ఆ బోరుబావులన్నింటినీ రీఛార్జ్ చేయించారు. తద్వారా అక్కడ భూగర్భ జలమట్టం గణనీయంగా పెరిగింది. ఇది చాలా గొప్ప విషయమని పవన్ కల్యాణ్ కొనియాడారు. ఈ చర్య వల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై చాలా సానుకూల ప్రభావం పడిందన్నారు. ఇలాంటి వినూత్న పద్ధతులను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అమలు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో నదులు, కాలువలు కలుషితం కావడంపై పవన్ కల్యాణ్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మన జల వనరుల్లో 70 నుండి 80 శాతం కాలుష్యానికి ప్రధాన కారణాలు మూడు ఉన్నాయని చెప్పారు. అవి మురుగునీరు, పారిశ్రామిక వ్యర్థాలు, ఆక్వాకల్చర్ కార్యకలాపాలు. వీటి వల్లే నీరు ఎక్కువగా కలుషితం అవుతోందని ఆయన పేర్కొన్నారు. భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయి. దానికితోడు సరైన పర్యవేక్షణ లేదు. ఈ సవాళ్లను అధిగమించడానికి తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను పవన్ ఆదేశించారు.




## ఉద్దేశ్యపూర్వకంగా
# దాచి పెడతారా

**సమాచారాన్ని కప్పిపుచ్చడం కదరదు**

**రైల్ నీర్ స్కామ్ పై సీఐసీ సంచలన నిర్ణయం**

**(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)**

దేశవ్యాప్తంగా సంచలనం రేపిన రైల్ నీర్ కుంభకోణం కేసులో కేంద్ర సమాచార కమిషన్ (సీఐసీ) సంచలన నిర్ణయం తీసుకుంది. సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద వివరాలు ఇచ్చేందుకు నిరాకరించిన ఐఆర్సీటీసీ అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడింది. ప్రభుత్వ టెండర్ల వ్యవహారంలో అక్రమాలు చేసిన కంపెనీల వివరాలను ఉద్దేశపూర్వకంగా దాచిపెట్టడంపై సీఐసీ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. కేవలం చట్ట నిబంధనలను సాకుగా చూపి కీలక సమాచారాన్ని ప్రజల నుంచి కప్పిపుచ్చడం ఎట్టి పరిస్థితుల్లోనూ కుదరదని తేల్చి చెప్పింది. గతంలో రైల్ నీర్ కుంభకోణం దేశవ్యాప్తంగా పెను ప్రకంపనలు సృష్టించింది. ఈ స్కామ్‌లో చిక్కుకున్న కంపెనీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) గతంలోనే చీటింగ్, క్రిమినల్ కుట్ర లాంటి తీవ్రమైన కేసులు నమోదు చేసింది. ఆ కేసుల వివరాలను సదరు కంపెనీలు టెండర్ల సమయంలో ఐఆర్సీటీసీకి వెల్లడించాయా లేదా అని తెలుసుకోవడానికే ఒక పౌరుడు ఆర్టీఐ ద్వారా దరఖాస్తు చేశారు. ఈ దరఖాస్తుపై ఐఆర్సీటీసీ అధికారులు వింత వాదనను తెరపైకి తెచ్చారు. ట్రేడ్ సీక్రెట్స్, వ్యాపార రహస్యాల పేరుతో ఆ వివరాలను బయటపెట్టలేమని పూర్తిగా చేతులెత్తేశారు. ఈ సమాచారం బయటకు వస్తే ఆయా కంపెనీల వ్యాపార ప్రయోజనాలకు నష్టం కలుగుతుందని కుంటిసాకులు చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేశారు. ఐఆర్‌సీటీసీ అధికారుల ఈ నిర్ణయాన్ని కేంద్ర సమాచార కమిషన్ తీవ్రంగా తప్పుబట్టింది. పారదర్శకత అనేది ఏ ప్రభుత్వ సంస్థకైనా అత్యంత కీలకమని గట్టిగా చురకలు అంటించింది. ప్రజాధనం, ప్రభుత్వ టెండర్లతో ముడిపడిన వ్యవహారాల్లో జవాబుదారీతనం తప్పనిసరని కమిషన్ స్పష్టం చేసింది. సమాచారాన్ని ఎందుకు నిరాకరిస్తున్నారో దానికి తగిన బలమైన కారణాలు చూపాల్సిన బాధ్యత అధికారులదేనని సీఐసీ గుర్తుచేసింది. ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 8ను సాకుగా చూపి బాధ్యతల నుంచి తప్పుకోవడం సరైన విధానం కాదని హితవు పలికింది. అడిగిన సమాచారం ఇస్తే నిజంగానే జరిగే నష్టమేంటో నిరూపించాల్సిన పూర్తి బాధ్యత సంస్థపైనే ఉందని స్పష్టం చేసింది. సామాన్యులు కోరిన సమాచారాన్ని దాచడం ద్వారా పరోక్షంగా అవినీతిపరులను కాపాడుతున్నారనే అనుమానాలకు ఐఆర్సీటీసీ తావిచ్చినట్లయింది. సెక్షన్ 120బీ, 420 కింద సాక్షాత్తూ ఈడీ కేసులు ఎదుర్కొంటున్న కంపెనీలకు మద్దతుగా ఒక ప్రభుత్వ రంగ సంస్థ ఇలా నిలవడంపై సర్వత్రా తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టీఐ దరఖాస్తు వ్యవహారాన్ని వెంటనే పునఃసమీక్షించాలని కేంద్ర సమాచార కమిషన్ తాజాగా ఐఆర్సీటీసీని ఆదేశించింది. పాత సమాధానాన్ని పక్కనపెట్టి కొత్తగా, స్పష్టమైన కారణాలతో సమాధానం ఇవ్వాలని డెడ్‌లైన్ విధించింది. ఈ సంచలన పరిణామంతో రైల్వే టెండర్ల వ్యవహారాల్లో దాగిన భారీ అవినీతి త్వరలోనే బట్టబయలు అయ్యే అవకాశం కనిపిస్తోంది.

# మహిళలపై ఆంక్షలు సరైనవే

**మొదటి పేజీ తరువాయి...**

గౌరవానికి లేదా శారీరక స్వేచ్ఛకు సంబంధించినది కాదు. నేను ఒక గురుద్వారాకు వెళ్లినప్పుడు నా తలపై ఒక వస్త్రాన్ని కట్టుకుంటాను. అప్పుడు నేను నా గౌరవం, హక్కులు, ఇష్టాలకు భంగం కలిగిందని అనలేను" అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని తొమ్మిది మంది న్యాయమూర్తులతో కూడిన రాజ్యాంగ ధర్మాసనానికి తుషార్ మెహతా వెల్లడించారు.

"నరబలి ఒక మతపరమైన ఆచారమని ఎవరైనా వాదించి, రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద కోర్టును ఆశ్రయిస్తే అది మతపరమైన సంప్రదాయమా లేదా ఆవశ్యకమైన ఆచారామా అని కోర్టు పరిశీలించాల్సిన అవసరం లేదు. ప్రజా భద్రత, నైతికతను నేరుగా ఉల్లంఘిస్తుందనే కారణంతో ఆ పిటిషన్‌ను నేరుగా తిరస్కరించవచ్చు. రాజ్యాంగం మత స్వేచ్ఛను పరిరక్షిస్తుంది. ఎందుకంటే మతాల్లో మెజారిటీ ప్రజల అభిరుచికి సంబంధించిన లౌకిక ప్రమాణాలను సంతృప్తిపరచని నమ్మకాలు, ఆచారాలు, ఆరాధనా రూపాలు ఉండొచ్చు. రాజ్యాంగంలో రాజ్యాంగ నైతికత గురించి కచ్చితంగా నిర్వచించలేదు. మతపరమైన విషయాలు, పవిత్ర గ్రంథాలు, శాస్త్రాలు, గ్రంథాలు మొదలైన వాటిపై న్యాయస్థానానికి పూర్తి అవగాహన ఉండకపోవచ్చు. ప్రతి మతానికి దాని విభిన్న విభాగాలు ఉన్నాయి. ప్రతి విభాగానికి వారి సొంత విశ్వాసంపై నమ్మకం ఉంది" అని తుషార్ మెహతా స్పష్టం చేశారు. అన్ని వయసుల మహిళలను శబరిమల ఆలయంలోకి అనుమతిస్తూ 2018లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున:సమీక్షించాలని తుషార్ మెహతా కోరారు. గుడిలోకి మహిళల ప్రవేశంపై నిషేధం అంటరానితనానికి సమానమని, ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్ 17ను ఉల్లంఘిస్తుందని అప్పట్లో సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యానించిందని, ఈ విషయంపై తనకు చాలా అభ్యంతరాలు ఉన్నాయన్నారు. అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఆంక్షలు కేవలం వయసు ఆధారంగా మాత్రమే ఉన్నాయని వెల్లడించారు. అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశాన్ని పూర్తిగా బహిష్కరించలేదని చెప్పారు. మహిళా దేవతలకు నమస్కరించే ఏకైక సంస్కృతి మనదేనని అన్నారు.

ఈ క్రమంలో తుషార్ మెహతా వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి. నాగరత్న స్పందించారు. ఒక నెలలో మహిళలకు మూడు రోజులు అంటరానితనం ఉండి, నాలుగో రోజు అంటరానితనం ఉండదని అనుకోవడానికి వీల్లేదని వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 గురించి ఆమె ప్రస్తావించారు. అంటరానితనానికి అధిగమించడానికే ఆర్టికల్ 17ను ప్రాథమిక హక్కుగా చేశారని గుర్తు చేసుకున్నారు. "ప్రతి నెలా మూడు రోజుల పాటు మహిళలపై అంటరానితనం ఉండి, నాలుగో రోజున అది పోతుందని చెప్పలేం. ఇది కఠిన వాస్తవం. నేనొక మహిళగా చెబుతున్నాను. ఆర్టికల్ 17 కేవలం మహిళలకు మూడు రోజులకే వర్తించి, నాలుగో రోజున వర్తించకపోవడం అనేది సాధ్యం కాదు" అని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి. నాగరత్న తెలిపారు.

**అసలేంటీ కేసు?**

శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధాన్ని 2018లో రద్దు చేసింది ఐదుగురు సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం. 4:1 మెజారిటీతో ఈ సంచలన తీర్పునిచ్చింది. శతాబ్దాల నాటి ఈ హిందూ మత ఆచారం చట్ట, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దేశ అత్యున్నత న్యాయస్థానంలో దాఖలు అయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యులతో కూడిన సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తాజాగా పిటిషన్లపై విచారణ చేపట్టింది. ఈ క్రమంలో శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళల ప్రవేశంపై తన వైఖరిని సుప్రీంకోర్టుకు కేంద్రం తెలియజేసింది.

# టూరిజంకు రుషికొండ

## అంతర్జాతీయ గ్రూపునకు అప్పగించే యోచన

## ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా ప్లాన్

## 10న జరిగే కేబినెట్ భేటీలో కీలక నిర్ణయం

(అమరావతి - జయజయహే)



రుషికొండ భవనాల అదృష్టం త్వరలో మారబోతోంది. ఈ ప్యాలెస్‌ను ఏ విధంగా ఉపయోగించుకోవాలనే అంశంపై కేబినెట్ సబ్ కమిటీ కసరత్తును ముగించింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు, ఈ భవనాలను ప్రజాధనానికి భారంగా కాకుండా, ప్రభుత్వానికి ఆదాయం తెచ్చే వనరుగా మార్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నెల 10న జరగనున్న రాష్ట్ర కేబినెట్ సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకుని, అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది. గతంలో రుషికొండపై ఉన్న హరిత రిసార్ట్స్ ద్వారా ప్రభుత్వానికి ఏడాదికి సుమారు 7 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేది. కానీ ప్రస్తుతం నిర్మించిన ప్యాలెస్ నిర్వహణకే నెలకు 25 లక్షల రూపాయల వరకు ఖర్చవుతోంది. విద్యుత్ ఛార్జీలు, ఇతర నిర్వహణ ఖర్చులు కలిపి ఏడాదికి 3 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చవుతుండటంతో, ప్రభుత్వం దీనిని ప్రోపర్ యుటిలైజేషన్ చేయాలని నిర్ణయించింది. ప్రజల అభిప్రాయాలను గౌరవిస్తూ, సుమారు 1517 మంది నుంచి సేకరించిన సూచనల ఆధారంగా ప్రభుత్వం ఒక ప్రణాళికను రూపొందించింది. రుషికొండ ప్యాలెస్ నిర్వహణకు ప్రపంచస్థాయి గుర్తింపు ఉన్న లితాజ్ గ్రూప్, ఎట్మాస్పియర్ కోర్, లీలా, ఫెమా వంటి నాలుగు ప్రముఖ సంస్థలు ఆసక్తి కనబరిచాయి. ఈ భవనాలను ఒక విలాసవంతమైన హోటల్ లేదా రిసార్ట్‌గా మార్చడం ద్వారా ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరే అవకాశం ఉంది. ఈ నాలుగు గ్రూపుల్లో ఒకదానికి నిర్వహణ బాధ్యతలు అప్పగించి, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్యాలెస్‌ను కమర్షియల్ ప్రయోజనాల కోసం వినియోగించుకున్నప్పటికీ, సామాన్య ప్రజలు కూడా ఆ భవనాలను సందర్శించేలా నిబంధనలు రూపొందిస్తున్నారు. ఇది కేవలం ఒక రహస్య బంగ్లాగా మిగిలిపోకుండా, విశాఖ పర్యాటకంలో ఒక భాగంగా మార్చాలని కేబినెట్ సబ్ కమిటీ ప్రతిపాదించింది. ప్రభుత్వానికి ఆదాయం రావడంతో పాటు, ప్రజలకు కూడా దీని వల్ల ప్రయోజనం ఉండాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని కమిటీ సభ్యులు వెల్లడించారు. ఈనెల 10న కేబినెట్ ఆమోదం పొందిన వెంటనే ఈ విలాసవంతమైన భవనాల కొత్త రూపం ఖరారు కానుంది.

# 31 ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్

## రూ. 39,436.84 కోట్ల విలువైన ప్రతిపాదనలకు ఓకే... ఎస్ ఐ పీ బీ లో సీఎం చంద్రబాబు పచ్చజెండా

(అమరావతి - జయజయహే)

రాష్ట్రంలో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే పూర్తి సామర్థ్యాన్ని వినియోగించుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌరవిద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి పునరుద్పాదక విద్యుత్ ను తయారు చేసుకునేందుకు వీలుందని ఆయన సూచించారు. దీనికి అనుగుణంగా ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే ఉత్పాదనకు అనుగుణంగా భవిష్యత్తులో ఆ విద్యుత్ ను ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసేలా ట్రాన్స్ మిషన్ లైన్లను కూడా సిద్ధం చేసుకోవాలని సీఎం సూచించారు. సచివాలయంలో మంగళవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన 16వ ఎస్ఐపీబీ సమావేశం రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడి ప్రతిపాదనలకు ఆమోదం తెలియచేసింది. పరిశ్రమలు, విద్యుత్, ఐటీ, పర్యాటకం, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాల్లో రూ. 39,436.84 కోట్ల విలువైన ప్రతిపాదనలకు రాష్ట్రస్థాయి పెట్టుబడుల బోర్డు ఆమోదం తెలియచేసింది. 31 ప్రాజెక్టుల ద్వారా 1,11,278 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు దక్కనున్నాయి. ప్రత్యేకించి రాయలసీమ జిల్లాల్లో సౌర విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్ధ్యానికి అనుగుణంగా పెట్టుబడులను ఆకర్షించాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో 325 గిగావాట్ల సౌరవిద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో వివిధ పెట్టుబడి ప్రతిపాదనతో వస్తున్న పరిశ్రమల్లో ఆధునిక భద్రతా ప్రమాణాలను ఏర్పాటు చేసుకోవటంపై కూడా దృష్టి సారించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**16వ ఎస్ఐపీబీలో ఆమోదం పొందిన పెట్టుబడులు ఇవే..**

మొత్తం ప్రాజెక్టులు: 31

మొత్తం పెట్టుబడి విలువ: రూ.39,436.84 కోట్లు

మొత్తం ఉద్యోగాలు: 1,11,278

విద్యుత్ రంగం: మొత్తం 8 పెట్టుబడులు రూ.12,552 కోట్ల పెట్టుబడులు, 69,070 ఉద్యోగాలు

క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- కడప, అనంతపురం జిల్లాలు -- రూ.1,391 కోట్ల పెట్టుబడి -- 190 ఉద్యోగాలు

క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్ సిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- కడప జిల్లా -- రూ.1,391 కోట్ల పెట్టుబడి -- 190 ఉద్యోగాలు

ఎస్సార్ రెన్యువబుల్స్ సోలార్ టు లిమిటెడ్ -- కర్నూలు జిల్లా -- రూ.1,327 కోట్ల పెట్టుబడి -- 1,035 ఉద్యోగాలు

ఎస్సార్ రెన్యువబుల్స్ హైబ్రిడ్ వన్ లిమిటెడ్ -- కర్నూలు జిల్లా -- రూ.2,714 కోట్ల పెట్టుబడి -- 1,240 ఉద్యోగాలు

ఎస్సార్ రెన్యువబుల్స్ హైబ్రిడ్ వన్ లిమిటెడ్ -- అనంతపురం జిల్లా -- రూ.1,714 కోట్ల పెట్టుబడి -- 220 ఉద్యోగాలు

పేస్ డిజిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ -- కడప జిల్లా -- రూ.745 కోట్ల పెట్టుబడి -- 345 ఉద్యోగాలు

ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ -- పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, కృష్ణా, గుంటూరు, బాపట్ల, ఏలూరు, విజయనగరం జిల్లాలు -- రూ.3,200 కోట్ల పెట్టుబడి -- 65,000 ఉద్యోగాలు

హెచ్‌హెచ్‌పీ ఎయిట్ ప్రైవేట్ లిమిటెడ్ -- తిరుపతి జిల్లా -- రూ.70 కోట్ల పెట్టుబడి -- 850 ఉద్యోగాలు

ఐటీ, ఈ అండ్ సీలో మొత్తం 11 పెట్టుబడులు రూ.18,210.36 కోట్లు, 36,411 ఉద్యోగాలు

ఇన్ఫోసిస్ లిమిటెడ్ -- యండాడ, విశాఖపట్నం -- రూ.750 కోట్ల పెట్టుబడి -- 7,000 ఉద్యోగాలు

క్రెడెన్స్ రియాలిటీ -- తాళ్లవలస, విశాఖపట్నం -- రూ.386.88 కోట్ల పెట్టుబడి -- 6,500 ఉద్యోగాలు

ఫ్యూజీ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- కాపులుప్పాడ, విశాఖపట్నం -- రూ.425 కోట్ల పెట్టుబడి -- 2,500 ఉద్యోగాలు

శ్రీటెక్ డేటా లిమిటెడ్ -- కాపులుప్పాడ, విశాఖపట్నం -- రూ.1,800 కోట్ల పెట్టుబడి

పీజీ టెక్నోప్లాస్ట్ ప్రైవేట్ లిమిటెడ్ -- శ్రీసిటీ, తిరుపతి జిల్లా -- రూ.1,305 కోట్ల పెట్టుబడి, 2,910 ఉద్యోగాలు

ఎన్‌పీఎస్‌పీఎల్ స్పెషాలిటీ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- కుప్పం, చిత్తూరు జిల్లా -- రూ.2,550 కోట్ల పెట్టుబడి -- 400 ఉద్యోగాలు

ఐస్ప్రౌట్ బిజినెస్ సెంటర్ ప్రైవేట్ లిమిటెడ్ -- విశాఖపట్నం -- రూ.626.90 కోట్లు పెట్టుబడి -- 12,500 ఉద్యోగాలు

ఆర్ఆర్‌పీ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ -- శ్రీ సత్య సాయి జిల్లా -- రూ.10,239.78 కోట్ల పెట్టుబడులు -- 3,017 ఉద్యోగాలు


సీ డాక్ -- అమరావతి క్వాంటం వ్యాలీ -- రూ.17 కోట్ల పెట్టుబడి -- 12 ఉద్యోగాలు

పీక్యూ స్టేషన్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి క్వాంటం వ్యాలీ -- రూ.1.8 కోట్ల పెట్టుబడి -- 20 ఉద్యోగాలు

క్వాంటం ఏఐ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ -- అమరావతి క్వాంటం వ్యాలీ -- రూ.108 కోట్ల పెట్టుబడి -- 1,552 ఉద్యోగాలు

పర్యాటక రంగంలో మొత్తం 2 పెట్టుబడులు రూ.200.15 కోట్లు, 270 ఉద్యోగాలు

సన్ రే గ్రీన్ స్పేస్ ప్రైవేట్ లిమిటెడ్ -- విజయనగరం -- రూ.117.66 కోట్ల పెట్టుబడి -- 150 ఉద్యోగాలు



రవిప్రియ హాస్పిటాలిటీస్ ఎల్ఎల్‌పీ -- ఒంగోలు -- రూ.82.49 కోట్ల పెట్టుబడి -- 120 ఉద్యోగాలు

ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో మొత్తం 2 పెట్టుబడులు రూ.1,222.73 కోట్లు, 550 ఉద్యోగాలు

ఇండస్ కాఫీ ప్రైవేట్ లిమిటెడ్ -- తిరుపతి -- రూ.233.73 కోట్ల పెట్టుబడి -- 100 ఉద్యోగాలు

రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- చిత్తూరు -- రూ.989 కోట్ల పెట్టుబడి -- 450 ఉద్యోగాలు

ఇండస్ట్రీస్, కామర్స్ రంగాల్లో మొత్తం 8 పెట్టుబడులు రూ.7,251.6 కోట్లు, 4,977 ఉద్యోగాలు

మెట్రో డెకరేటివ్ లిమిటెడ్ -- నాయుడుపేట -- రూ.1,032 కోట్ల పెట్టుబడి -- 400 ఉద్యోగాలు

ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ పెల్లెట్ ప్లాంట్ 3 -- విశాఖపట్నం -- రూ.1,400 కోట్ల పెట్టుబడి -- 250 ఉద్యోగాలు

శ్యామ్ మెటాలిక్స్ అండ్ ఎనర్జీ లిమిటెడ్ -- ఎస్పీఎస్సార్ నెల్లూరు -- రూ.3,678 కోట్ల పెట్టుబడి -- 3,200 ఉద్యోగాలు

బాల్ బెవరేజెస్ ప్యాకేజింగ్ ప్రైవేట్ లిమిటెడ్ -- శ్రీసిటీ -- రూ.633 కోట్ల పెట్టుబడి -- 117 ఉద్యోగాలు

సాన్సో ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ -- ఏలూరు -- రూ.80 కోట్ల పెట్టుబడి -- 210 ఉద్యోగాలు

ఆర్ఎస్‌బీ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్ -- శ్రీసిటీ -- రూ.143.99 కోట్ల పెట్టుబడి -- 350 ఉద్యోగాలు

వెంకటేశ్వర పేపర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- కృష్ణా -- రూ.63.61 కోట్ల పెట్టుబడి -- 100 ఉద్యోగాలు

అనాడ్రోన్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్ -- ఎస్పీఎస్సార్ నెల్లూరు -- రూ.221 కోట్ల పెట్టుబడి -- 350 ఉద్యోగాలు

# ప్రారంభమైన తితిదే ధార్మిక కార్యక్రమాలు

గడివేముల మండలం (,జయ జయహే)



కరిమద్దెల గ్రామంలో వెలసిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఆధ్వర్యంలో మంగళవారం ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటిరోజు కె. సిద్ధారెడ్డిచే శ్రీమద్రామాయణంపై ప్రవచనం, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నందు, శుక్రవారం వరకు ఉపన్యాసాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు నిర్వహించనున్నామని, శనివారం ఎస్సీ కాలనీలో నూతనంగా నిర్మాణమైన శ్రీ మాతా మారెమ్మ దేవస్థానం నందు భజన కార్యక్రమాలతో ఈ కార్యక్రమాలు ముగియనున్నాయని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక భక్త సమాజ సభ్యులు ఎ.నారాయణరెడ్డి, ఎ. సోమసుందర రెడ్డి, యం. శివారెడ్డి, కె. శివారెడ్డి, బి. రామకృష్ణారెడ్డి, కె. వెంకట రామిరెడ్డి, యం. అయ్యన్న, కె. నారాయణ, ఎస్. శేఖర్ రెడ్డి, జి వెంకట రెడ్డి, కె. తులసిరెడ్డితో పాటు భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.





# లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ దంపతులు

సింహాచలం (జయ జయహే)

ప్రముఖ పుణ్యక్షేత్రమైన సింహగిరిపై కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని మంగళవారం విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు దర్శించుకున్నారు. ఎమ్మెల్యే దంపతులకు దేవస్థానం ఏ ఈ ఓ తిరుమలేశ్వరరావు స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం వద్ద ఆలయ పర్యవేక్షణ అధికారి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ఆలయ మర్యాదలను అనుసరించి స్వామివారి దర్శనానికి తోడ్కొని వెళ్లారు. ముందుగా ఎమ్మెల్యే దంపతులు సింహాచల క్షేత్రంలోని అత్యంత మహిమాన్వితమైన కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకుని, తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం గర్భాలయంలోని శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం ఆలయ మండపంలో వేద పండితులు నాదస్వర మంగళ వాయిద్యాల మధ్య, వేద మంత్రోచ్చారణలతో ఎమ్మెల్యే దంపతులకు 'వేద ఆశీర్వచనం' అందజేశారు. ఈ సందర్భంగా: ఆలయ ఏఈవో స్వామివారి శేష వస్త్రంతో ఎమ్మెల్యే దంపతులను ఘనంగా సత్కరించారు.

# మీ ఇంటికి వస్తే ఒక నీతి.. పక్కింటికి వస్తే మరో నీతా?

**మొదటి పేజీ తరువాయి...**



విశాఖలో ఆయన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాజకీయ విమర్శలు చేయలేక నేతల భార్యలను, కించపరిచేలా 'వీకెండ్ కామెంట్స' రాయడం జుగుప్సాకరమని ధ్వజమెత్తారు. ఈ నీచపు రాతలకు నిరసనగా శాంతియుతంగా ధర్నా చేస్తున్న వైయస్సార్సీపీ కార్యకర్తలను 'రౌడీ మూకలు' అని సంబోధిస్తూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ లు రాధాకృష్ణ అరాచకానికి మద్దతు తెలపడం సిగ్గుచేటని విమర్శించారు. 'మీ ఇంటి వరకు వస్తే ఒక నీతి.. పక్కింటికి వస్తే మరో నీతా?' అని ప్రశ్నిస్తూ, గతంలో ఇదే ఆంధ్రజ్యోతి కార్యాలయం ముందు పవన్ కళ్యాణ్ ధర్నా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఒకవైపు అమరావతిలో జరుగుతున్న అంతులేని దోపిడీ మరోవైపు విశాఖలో రూ.5 వేల కోట్ల భూదోపిడీని కప్పిపుచ్చుకోవడానికే ఇలాంటి 'డైవర్షన్ పాలిటిక్స' చేస్తున్నారని, రాధాకృష్ణ తక్షణమే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణ చెప్పాలని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు." ఇందుకు నిరసనగా రేపు రాష్ట్ర వ్యాప్తంగా ఆంధ్రజ్యోతి కార్యాలయాల వద్ద శాంతియుత నిరసనలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...

**కుటుంబాలపై దాడులా? ఇదేనా మీ సంస్కృతి?**

రాజధానిపై జగన్ చేసిన 'మావిగన' ప్రతిపాదనకు సమాధానం చెప్పలేక, ఏబీఎన్ రాధాకృష్ణ వీకెండ్ కామెంట్స్ పేరుతో వైయస్సార్సీపీ నేతల భార్యలను, సోదరీమణులను కించపరిచేలా మాట్లాడటం నీచానికి పరాకాష్ఠ. "భార్యకు, సోదరికి మధ్య తేడా తెలియని భాషతో రాధాకృష్ణ అరాచకం సృష్టిస్తుంటే.. ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఆ వ్యాఖ్యలను ఖండించాల్సింది పోయి, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, వైసీపీ నేతలను రౌడీలని ప్రస్తావించడం శోచనీయం".

**అమరావతి పేరుతో భారీ దోపిడీ -- డైవర్షన్ పాలిటిక్స్...!**

వైయస్సార్సీపీ అమరావతికి వ్యతిరేకం కాదు, అక్కడ జరుగుతున్న దోపిడీని మాత్రమే వ్యతిరేకిస్తున్నాం. చదరపు అడుగుకు రూ. 14 వేల ఖర్చు చూపిస్తూ ప్రజాధనాన్ని కొల్లగొడుతున్నారు. అమరావతికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు. ఆ పేరుతో చేస్తున్న అధికార పార్టీ దోపిడీకి మాత్రమే మా పార్టీ వ్యతిరేకం. అమరావతిలో నిర్మాణాలు త్వరిత గతిన చేపట్టాలనే మేం కోరుతున్నాం. కానీ వాస్తవానికి అవేవీ జరగడం లేదు. రాజధానిలో వరుసగా జరుగుతున్న అగ్ని ప్రమాదాలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. ఇవన్నీ ప్రభుత్వం, కాంట్రాక్టర్లు కుమ్మక్కై చేస్తున్న చర్యలని ప్రజలు అనుమానిస్తున్నారు. విశాఖపట్నంలో చంద్రబాబు కుటుంబ సభ్యులే రూ. 5 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములను దోపిడీ చేస్తున్నారని, దీనిపై సమాధానం చెప్పలేకే ఇలాంటి నీచపు రాతలతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు.

**క్షమాపణ చెప్పాల్సిందే..**

కూటమి ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బెదరదు. 40 శాతం ఓటు షేర్ ఉన్న పార్టీపై బుల్డోజింగ్ పాలిటిక్స్ సాగవు. రాధాకృష్ణ తక్షణమే తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలి. సనాతన ధర్మం అని మాట్లాడుతున్న పవన్ కళ్యాణ్, మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలను ఎలా సమర్థిస్తారో సమాధానం చెప్పాలి" అని బొత్స సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఈ సమావేశం లో మాజీ మంత్రి, పార్టీ రీజినల్ కో ఆర్డినేటర్ గుడివాడ అమర్నాథ్ , విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కెకె రాజు పాల్గొన్నారు.



## చంద్రబాబు చేతిలో ఐదూళ్ల భవిష్యత్

**భద్రాచలం అభివృద్ధికి, నీటి మునక గండం నుంచి బయటపడడానికి ఇప్పుడు ఐదూళ్లు అవసరం గతంలో విభజన తరవాత ఏకపక్ష నిర్ణయంతో ఐదు మండలాలను ఎపిలో కలిపారు. భద్రాచలానికి ఆనుకొని ఉన్న 5 గ్రామాలను ఏపీ నుంచి వేరుచేసి తెలంగాణలో కలపాలని కేంద్రాన్ని రాష్ట్రం కోరుతోంది. గత కొన్నేళ్లుగా ఈ విషయంలో కేంద్రం నాన్చివేత ధోరణి అవలంబిస్తోంది.**

ఎపి ప్రభుత్వం కూడా అదే వైఖరితో ఉంది. ఐదు మండలాలను కలపడం వల్లనే పోలవరం సాధ్యం అయ్యిందని పదేపదే చెబుతున్న చంద్రబాబు ఈ విషయంలో పట్టువిడుపులు ప్రకటించడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి తనకు ముఖ్యమని ప్రకటించిన చంద్రబాబు ఈ విషయంలో మాత్రం పెదవి విప్పడం లేదు. చంద్రబాబు తలచకుంటే ఈ సమస్య చిటికెలో పరిష్కారం అవుతుంది. పరిపాలన సౌలభ్యం కోసం ఆ ఐదు గ్రామాలను తెలంగాణలో విలీనం చేసి గిరిజనుల ఇబ్బందులు తొలగించాల్సి ఉంది. రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో కలిపిన యాటపాక, కన్నాయిగూడెం, పిచ్చికలపాడు, పురుషోత్తపట్నం, గుండాల గ్రామ పంచాయతీలు పరిపాలనపరంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను పదేపదే కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లారు. ఆ ఐదు గ్రామ పంచాయతీల పరిధిలో 19 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. తెలంగాణలోని రెండు భాగాల మధ్య ప్రత్యేక పరిస్థితుల్లో ఉన్నాయి. మిగిలిన సరిహద్దులు గోదావరి నది, రిజర్వు ఫారెస్టు ప్రాంతాలతో చుట్టుముట్టు ఉన్నాయి. దీంతో పరిపాలనపరమైన సమస్యలు ఎదురవుతున్నాయి. ప్రజలు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ గ్రామ పంచాయతీలకు పోలవరం ముంపు సమస్యతో ఎలాంటి సంబంధం లేదు. కానీ పరిపాలన, జీవనోపాధి, ప్రజాసేవల కోసం ఆ గ్రామాల ప్రజలు భద్రాచలంపైనే పూర్తిగా ఆధారపడి ఉన్నారు. ఏపీలో కొనసాగటం వల్ల గత 12 ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నారు. ఈ గ్రామాల్లోని గిరిజనులు తమ ఊళ్లను తెలంగాణలోనే కలపాలని ఎప్పటి నుంచో కోరుతున్నా, కేంద్రం కానీ, ఎపి కానీ పట్టించుకోవడం లేదు. ఇక, ఆ గ్రామాల ప్రజలు ఏపీలోని అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 282 కిమీల దూరం ప్రయాణించాల్సి ఉంటుంది. ఇందుకోసం 8 గంటల సమయం పడుతుందని పేర్కొంటున్నారు. మరోపక్క, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకేంద్రం కేవలం 40 కిమీల దూరంలో ఉన్నదని, గంటలో జిల్లా కేంద్రానికి చేరుకోవచ్చు. ప్రస్తుత సరిహద్దుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులు, అటవీ ఉత్పత్తులు, అవసరమైన సరుకులు తరలించేటప్పుడు తరుచుగా తనిఖీలు, అడ్డంకులు ఎదురవుతున్నాయి. ఈ ప్రాంతం ఛత్తీస్‌గఢ్- ఒడిసా రాష్ట్రాలకు సమీపంలో ఉండటంతో పోలీసింగ్, శాంతిభద్రతల సమస్యలు కూడా తలెత్తుతున్నదని ఆరోపణలు ఉన్నాయి. ఇకపోతే భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయం తెలంగాణలో ఉండగా,ఈ ఆలయానికి సంబంధించిన కొన్ని భూ ములు ప్రస్తుతం పురుషోత్తపట్నం ప్రాంతంలో ఉన్నాయి. ఈ దేవాలయ భూముల విషయంలో గతంలో అక్కడికి వెళ్లిన మహిళా ఇవోపై దాడి జరిగింది. ఇది శాంతిభద్రతల సమస్యగా మారింది. దేవాలయ నిర్వహణ సులభంగా ఉండేందుకు ఈ భూభాగాలను తిరిగి తెలంగాణలో కలపటం అత్యవసరం కూడా. ఈ భౌగోళిక సమస్య కొనసాగితే భద్రాచలం దేవాలయం అభివృద్ధి ప్రణాళికకు ఆటంకం ఏర్పడుతుందని ప్రభుత్వ వర్గాలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. అంతేకాక, ఆ ఐదు గ్రామాలు ఐదో షెడ్యూలులో ఉండటంతో ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలు గిరిజనులకు అందటం లేదని గిరిజన నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ ఐదు గ్రామ పంచాయతీలు, 19 రెవెన్యూ గ్రామాలు తిరిగి తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి కలపాల్సిన అసవరం ఉఎంతైనా ఉందని. కేంద్ర మంత్రి అమిత్‌షాకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరోమారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఈ నెల 16 నుంచి జరగబోతతున్నాయి. ఈ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో.. ఇప్పుడే నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ మేరకు కేంద్ర మంత్రికి ఆయన ఓ లేఖ రాశారు. ఆ ఐదు గ్రామాల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇదివరకే ఏపీ సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లారని ఆ లేఖలో పేర్కొన్నారు. అయితే ఇప్పుడు చంద్రబాబు కనుక నిర్ణయం తీసుకుంటే సమస్య సులువుగా పరిష్కారం అవుతుంది. అందుకు ఆయన సానుకూలంగా ముందుకు రావాల్సి ఉంది.




## ఇజ్రాయెల్‌కు విమాన సర్వీసులు నిలిపివేత

**ఎయిర్ ఇండియా వెల్లడి**

పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. మే 31 వరకు ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌కు వెళ్లే సర్వీసులను, అక్కడి నుండి వచ్చే అన్ని విమాన సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సంస్థ ప్రకటించింది. ప్రయాణికులు, విమాన సిబ్బంది భద్రతను దష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎయిర్ ఇండియా వెల్లడించింది. ఈ కాలంలో ప్రయాణానికి ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న వారికి పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని, లేదా ఒకసారి ఉచితంగా ప్రయాణ తేదీని మార్చుకునే వెసులుబాటు కల్పిస్తామని ప్రకటిచింది. మే 31 తర్వాత అప్పటి పరిస్థితులను పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొంది.

# సాంకేతికతలో అగ్రగామి జెనరేటివ్ ఏఐ

(సి.హెచ్.ప్రతాప్)




ఆధునిక సాంకేతిక ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న సరికొత్త టెక్నాలజీలలో జెనరేటివ్ ఏఐ అగ్రగామిగా నిలుస్తోంది. ఇది సాధారణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు మించి స్వయంగా కొత్త కంటెంట్‌ను సృష్టించే అసాధారణ సామర్థ్యం కలిగిన వ్యవస్థగా గుర్తింపు పొందింది. గతంలో యంత్రాలు కేవలం మనం అందించిన డేటాను విశ్లేషించి గణాంకాలను మాత్రమే ఇచ్చేవి. ప్రస్తుత జెనరేటివ్ ఏఐ యుగంలో యంత్రాలు మనిషిలాగే సృజనాత్మకంగా ఆలోచించి టెక్ట్స్, ఇమేజెస్, మ్యూజిక్, వీడియోలను రూపొందించగలుగుతున్నాయి. ఈ విప్లవాత్మక మార్పు డిజిటల్ రంగంలో ఒక నూతన అధ్యాయానికి నాంది పలికింది. జెనరేటివ్ ఏఐ అనేది డీప్ లెర్నింగ్ మోడల్స్ ఆధారంగా పనిచేస్తుంది. ఇది అంతర్జాలంలో అందుబాటులో ఉన్న కోట్లాది సమాచార యూనిట్లను క్షుణ్ణంగా అధ్యయనం చేసి ఆ డేటాలోని ప్యాటర్న్‌ను గుర్తిస్తుంది. ఒక రచయిత శైలిని లేదా ఒక చిత్రకారుడి కుంచె కదలికలను ఇది అర్థం చేసుకోగలదు. వినియోగదారులు ఇచ్చే ప్రాంప్ట్ లేదా సూచనల ఆధారంగా ఇది క్షణాల వ్యవధిలో వ్యాసాలు రాయడం సంక్లిష్టమైన సాఫ్ట్‌వేర్ కోడ్ సృష్టించడం లేదా అద్భుతమైన డిజిటల్ ఆర్ట్ రూపొందించడం వంటి పనులను అలవోకగా చేస్తోంది. ఇది కేవలం ఉన్న సమాచారాన్ని కాపీ చేయడమే కాకుండా తనదైన శైలిలో కొత్త సృష్టిని ఆవిష్కరిస్తుంది.

ఈ సాంకేతికత పనిచేసే విధానం వెనుక లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ ఇంకా న్యూరల్ నెట్‌వర్క్స్ కీలక పాత్ర పోషిస్తాయి. భారీ పరిమాణంలో ఉన్న డేటాసెట్స్‌పై ఈ మోడల్‌లకు శిక్షణ ఇవ్వడం వల్ల అవి భాషా నిర్మాణాన్ని భావ వ్యక్తీకరణను నేర్చుకుంటాయి. ఓపెన్ ఏఐ ప్రవేశపెట్టిన చాట్‌జిపిటి, గూగుల్ వారి జెమిని, మైక్రోసాఫ్ట్ సంస్థల కోపైలట్ వంటివి ఈ సాంకేతికతకు నిదర్శనాలు. ఇవి కేవలం సమాచార సేకరణకే పరిమితం కాకుండా మనిషితో సహజంగా సంభాషించగలవు. మెషిన్ లెర్నింగ్ ప్రక్రియలో ఇవి నిరంతరం తమను తాము మెరుగుపరుచుకుంటూ మరింత ఖచ్చితమైన ఫలితాలను ఇస్తున్నాయి. ట్రాన్స్‌ఫార్మర్ ఆర్కిటెక్చర్ అనే విధానం ద్వారా ఈ యంత్రాలు వాక్యాలలోని పదాల మధ్య ఉన్న సంబంధాన్ని లోతుగా విశ్లేషించి అర్థవంతమైన సమాధానాలను ఇస్తాయి. కేవలం సమాచారాన్ని అందించడమే కాకుండా విశ్లేషణాత్మకమైన ఆలోచనలను కూడా ఇవి పంచుకోగలవు.

జెనరేటివ్ ఏఐ వల్ల కలిగే ప్రయోజనాలు అనంతం. వ్యాపార రంగంలో మార్కెటింగ్ కంటెంట్ తయారీకి కస్టమర్ సర్వీస్ కోసం చాట్‌బాట్స్ నిర్వహణకు ఇది ఎంతో తోడ్పడుతోంది. సాఫ్ట్‌వేర్ డెవలపర్లు గంటల తరబడి చేసే కోడింగ్ పనిని ఇది నిమిషాల్లో పూర్తి చేస్తోంది. విద్యారంగంలో ప్రతి విద్యార్థి అవసరాలకు అనుగుణంగా పర్సనలైజ్డ్ లెర్నింగ్ అందించడంలో ఇది విప్లవాత్మక మార్పులు తెస్తోంది. క్రియేటివ్ రంగంలో ఉన్న వారికి కొత్త ఐడియాల కోసం ఇది ఒక అద్భుతమైన అసిస్టెంట్‌గా పనిచేస్తోంది. సమయాన్ని ఆదా చేయడంతో పాటు ఉత్పాదకతను భారీగా పెంచడం దీని ప్రధాన లక్షణం. వైద్య రంగంలో కూడా దీని ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. కొత్త మందుల తయారీలో అవసరమైన మాలిక్యులర్ స్ట్రక్చర్స్ విశ్లేషణకు వైద్య నివేదికల తయారీకి ఈ టెక్నాలజీని వాడుతున్నారు. ఆర్థిక రంగంలో ఫ్రాడ్ డిటెక్షన్ ఇంకా రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి అంశాల్లో కూడా దీని పాత్ర కీలకం అవుతోంది.

సినిమా రంగంలో విజువల్ ఎఫెక్ట్స్ రూపొందించడానికి పాత చిత్రాలను అత్యున్నత నాణ్యతలోకి మార్చడానికి ఈ సరికొత్త వ్యవస్థలు ఉపయోగపడుతున్నాయి. పాటల స్వరకల్పనలో సంగీత దర్శకులకు కొత్త రాగాలను సూచించే స్థాయికి ఈ సాంకేతికత ఎదిగింది. అయితే ఏ సాంకేతికతకైనా సవాళ్లు సహజం. జెనరేటివ్ ఏఐ విషయంలో కూడా కొన్ని నైతికపరమైన ఇబ్బందులు ఉన్నాయి. ఇది సృష్టించే సమాచారం కొన్నిసార్లు తప్పుగా ఉండే అవకాశం ఉంది. దీనినే సాంకేతిక భాషలో హాలూసినేషన్ అంటారు. దీనివల్ల తప్పుడు సమాచారం ప్రచారంలోకి వచ్చే ప్రమాదం ఉంది. అలాగే కాపీరైట్ సమస్యలు సైబర్ సెక్యూరిటీ ముప్పులు ఉద్యోగాల కోత వంటి అంశాలపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. డీప్‌ఫేక్ వీడియోల వల్ల సామాజిక భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంది. ఆటోమేషన్ వల్ల కొన్ని రకాల వృత్తులు ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున ఈ టెక్నాలజీని బాధ్యతాయుతంగా ఉపయోగించాల్సిన అవసరం ఉంది.

యంత్రాలు సృష్టించే కంటెంట్ పై మనిషి పర్యవేక్షణ ఉండటం అత్యంత ముఖ్యం. సాంకేతిక నిపుణులు దీనిని కేవలం మనిషికి సహకరించే పరికరంగా మాత్రమే చూడాలని సూచిస్తున్నారు. సృజనాత్మకత విషయంలో మనిషికి ఉన్న అనుభూతులు భావోద్వేగాలు యంత్రాలకు ఉండవు. కాబట్టి మానవ మేధస్సుతో ఈ ఏఐ సామర్థ్యం తోడైనప్పుడు అద్భుతమైన ఫలితాలు వస్తాయి. భవిష్యత్తులో ప్రతి పరిశ్రమలోనూ దీని ప్రభావం తప్పనిసరిగా ఉంటుంది. మనం ఈ సాంకేతికతను ఎంత సమర్థవంతంగా నైతికంగా ఉపయోగిస్తామనే దానిపైనే మన పురోగతి ఆధారపడి ఉంటుంది. రాబోయే కాలంలో జెనరేటివ్ ఏఐ మన జీవనశైలిని పని విధానాన్ని మరింత సులభతరం చేస్తూ ప్రపంచాన్ని సరికొత్త దిశగా నడిపించనుంది. ఇది నిశ్చయంగా ఒక డిజిటల్ విప్లవం. మనిషి సృజనాత్మకతకు యంత్రం వేగం తోడైతే అద్భుతాలు సృష్టించవచ్చని ఈ టెక్నాలజీ నిరూపిస్తోంది. రాబోయే దశాబ్దంలో ఇది మన దైనందిన జీవితంలో విడదీయలేని భాగం కానుంది. ప్రభుత్వాలు ఇంకా అంతర్జాతీయ సంస్థలు ఈ సాంకేతికతను నియంత్రించడానికి తగిన నిబంధనలు రూపొందించడం పై దృష్టి సారిస్తున్నాయి. అప్పుడే దీని వల్ల కలిగే ప్రయోజనాలు సమాజంలోని అన్ని వర్గాలకు క్షేమకరంగా అందుతాయి. పరిశోధనలు కొనసాగుతున్న కొద్దీ యంత్రాలు మరింత విజ్ఞతతో వ్యవహరించే అవకాశం ఉంది. ఆధునిక విజ్ఞాన శాస్త్రంలో ఇది ఒక గొప్ప మలుపుగా చరిత్రలో నిలిచిపోతుంది. మనిషి ఆలోచనలకు రెక్కలు తొడిగి ఊహలకు అందని విధంగా ఫలితాలను ఇచ్చే ఈ వ్యవస్థ మానవ పురోగతికి ఊతం ఇస్తుంది. సమాచార విప్లవం తర్వాత ప్రపంచం ఎదురుచూస్తున్న అతిపెద్ద పరిణామం ఇదే. దీనిని సరైన మార్గంలో మలచుకోవడం ద్వారా భవిష్యత్ తరాలకు మెరుగైన సాంకేతిక ఫలాలను అందించవచ్చు.

# రాష్ట్రంలో రహదారుల విస్తరణ అభివృద్ధికి సూచికలు

(సి.హెచ్.ప్రతాప్)



**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రస్తుతం మౌలిక వసతుల కల్పనలో భాగంగా రహదారుల అభివృద్ధి, రేవుల అనుసంధానత, జాతీయ రహదారుల విస్తరణ వంటి రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడంలో ఈ రవాణా ప్రణాళికలు అత్యంత కీలకమైన భూమికను పోషిస్తున్నాయి. సుదీర్ఘ తీరప్రాంతం కలిగిన ఆంధ్రప్రదేశ్‌లో వాణిజ్య అవకాశాలను అందిపుచ్చుకోవడానికి వీలుగా ప్రభుత్వం బహుముఖ వ్యూహంతో ముందుకు సాగుతోంది.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా రహదారుల ఆధునీకరణపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా వేల కిలోమీటర్ల మేర నూతన రహదారుల నిర్మాణం వేగంగా జరుగుతోంది. ఇందులో భాగంగా 1,040 కిలోమీటర్ల మేర జాతీయ రహదారుల పనులను అత్యంత ప్రాధాన్యతతో సకాలంలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీనితో పాటు సుమారు 3,483 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్న ఇతర రహదారి పనులు కూడా వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. ఈ ప్రాజెక్టులన్నీ అందుబాటులోకి వస్తే రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు కూడా రవాణా సౌకర్యాలు మెరుగుపడటమే కాకుండా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది.

రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో సముద్ర తీర ప్రాంతాల అభివృద్ధి, రేవుల అనుసంధానత విడదీయలేని భాగాలు. మచిలీపట్నం రేవుకు రవాణా సౌలభ్యాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకంగా ఆరు వరుసల రహదారిని నిర్మిస్తున్నారు. ఈ రహదారి నేరుగా జాతీయ రహదారులతో అనుసంధానించబడటం వల్ల సరుకు రవాణా ఎటువంటి ఆటంకాలు లేకుండా వేగంగా సాగుతుంది. రామాయపట్నం, ములపేట, కాకినాడ వంటి కొత్త రేవుల అభివృద్ధికి అనుగుణంగా అక్కడ అవసరమైన రహదారి మౌలిక వసతులను ప్రభుత్వం విస్తరిస్తోంది. దీనివల్ల అంతర్జాతీయ వాణిజ్యంలో ఆంధ్రప్రదేశ్ వాటా పెరగడానికి అవకాశం ఏర్పడుతుంది.

అతిపెద్ద రహదారి ప్రాజెక్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం భారీ వ్యూహాలను అమలు చేస్తోంది. ముఖ్యంగా బెంగళూరు--విజయవాడ ఆర్థిక కారిడార్ వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు రాష్ట్రాన్ని దక్షిణ భారతదేశంలోని ప్రధాన వాణిజ్య కేంద్రాలతో అనుసంధానం చేస్తాయి. ఈ కారిడార్ అందుబాటులోకి వస్తే రెండు నగరాల మధ్య ప్రయాణ దూరం 100 కిలోమీటర్ల వరకు తగ్గడమే కాకుండా, ప్రయాణ కాలం దాదాపు నాలుగు గంటల మేర ఆదా అవుతుంది. ఇప్పటికే ఉన్న రెండు వరుసల రహదారులను అవసరానికి తగ్గట్టుగా నాలుగు, ఆరు వరుసలుగా విస్తరించే పనులు కూడా యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి.

రాష్ట్ర ప్రభుత్వం 2027 సంవత్సరం నాటికి సుమారు ₹1.4 లక్షల కోట్ల విలువైన జాతీయ రహదారి పనులను పూర్తి చేయాలని గట్టి సంకల్పంతో ఉంది. ఈ భారీ పెట్టుబడులు పరిశ్రమలు, వాణిజ్యం, ఎగుమతి రంగాలకు వెన్నెముకగా నిలుస్తాయి. రేవుల ఆధారిత పారిశ్రామికీకరణకు ఈ రహదారి వ్యవస్థలు ఎంతో ఊతమిస్తాయి. దీనివల్ల కొత్త పరిశ్రమలు రాష్ట్రాన్ని తమ కార్యస్థానాలుగా ఎంచుకోవడానికి ఆస్కారం ఉంటుంది.

కేవలం రవాణా కోణంలోనే కాకుండా ప్రాంతీయ అసమానతలను తొలగించడంలో కూడా ఈ రహదారి విస్తరణ మేలు చేస్తుంది. పల్లెలను పట్టణాలతో అనుసంధానించడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. పరిశ్రమలు కేవలం నగరాలకే పరిమితం కాకుండా పల్లె ప్రాంతాలకు కూడా విస్తరించడం వల్ల స్థానిక ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. ఈ విధంగా రహదారులు, రేవుల అనుసంధానం, రహదారుల విస్తరణ అనే అంశాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే ఒక లాజిస్టిక్స్ కేంద్రంగా, పారిశ్రామిక శక్తిగా తీర్చిదిద్దుతున్నాయి.

## మధ్యవర్తులతో కాదు...

# నేరుగా నాతో మాట్లాడండి...!

**అత్యవసరమైతే ఎప్పుడైనా సంప్రదించండి**

**లేకుంటే నేనే రంగంలోకి దిగుతా**

**ప్రజల నుంచి ప్రతికూలత రాకుండా సమస్యలు పరిష్కరించండి**

**అధికారులంతా ప్రణాళికా బృందంగా పనిచేయాలి**

**డీడీఆర్‌సీ సమీక్షలో కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ కీలక వ్యాఖ్యలు**

**( జయ జయహే బ్యూరో - విశాఖపట్నం )**



విశాఖకు ప్రపంచ వ్యాప్తంగా కీర్తి, ప్రతిష్టలు ఉన్నాయని.. ఆ ఖ్యాతి, పేరుకు తగ్గట్టుగానే వినూత్న రీతిలో అభివృద్ధి ప్రాజెక్టులు చేపట్టాలని, ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ జిల్లా అధికారులను ఉద్దేశించి పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల, విభాగాల సమన్వయంపై కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు ఆయన కీలక సూచనలు చేశారు. జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, డీఎఫ్వో రవీందర్ ధామతో కలిసి ఆయన వివిధ అంశాలపై కూలంకషంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖలు, ప్రతి విభాగం తన పరిధిలోని సమాచారం, సమస్యలు, పురోగతిని అధికారులు నేరుగా తనకు తెలియజేయాలని, మధ్యవర్తుల ద్వారా కాకుండా నేరుగా కమ్యూనికేషన్ కొనసాగించాలని, అవసరమైతే ఎప్పుడైనా తనను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ శాఖల పరిధిలో 100కు పైగా పథకాలు అమలవుతున్న నేపథ్యంలో, ప్రతి అధికారి తమ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. అధికారుల పని సమయాన్ని 40శాతం సాధారణ ప్రాజెక్టులకు, పనులకు 60శాతం జిల్లా అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, వినూత్న ప్రాజెక్టులు చేపట్టేందుకు కేటాయించాలని సూచించారు. ప్రభుత్వ ప్రాధాన్యతే మనందరి ప్రాధాన్యత కావాలని, దాని కనుగుణంగా పని చేయాలని హితవు పలికారు. ప్రభుత్వం ఆశించే ఫలితాలను ముందుగానే అంచనా వేసి సిద్ధంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో సమస్యలను నిరంతరం గమనిస్తూ వేగంగా స్పందించాలన్నారు. విశాఖపట్నం జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైద్య రంగంలో డి.ఎం.హెచ్.ఓ, ఎన్‌టీఆర్ వైద్య సేవా కోఆర్డినేటర్, డ్రగ్ ఇన్‌స్పెక్టర్, డ్రగ్ కంట్రోలర్, ఫుడ్ సేఫ్టీ విభాగాల మధ్య సమన్వయం పెంపొందించాలని ఆదేశించారు. ప్రజల్లో విశాఖపట్నంపై సానుకూల అభిప్రాయాన్ని పెంచే విధంగా అధికారులు పనిచేయాలని హితవు పలికారు.

ప్రతి అధికారి తమ విభాగ పనితీరుపై వ్యక్తిగతంగా బాధ్యత వహించాలని కలెక్టర్ చెప్పారు. ప్రజల నుంచి ప్రతికూల స్పందన రాకుండా ప్రతి ఫిర్యాదును సమయానికి పరిష్కరించాలని ఆదేశించారు. అవసరమైతే తానే స్వయంగా సమస్యల పరిష్కారానికి రంగంలోకి దిగుతానని ఈ క్రమంలో హెచ్చరించారు. లబ్ధిదారుల ఆధారిత పథకాల అమలులో బ్యాంక్ లింకేజీని పెంచేందుకు జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ తో సమన్వయం చేసుకోవాలన్నారు. పరిశ్రమలు, వ్యవస్థాపకతకు ప్రోత్సాహం కల్పించే పథకాల గురించి, ప్రభుత్వం కల్పించే రాయితీల గురించి అవగాహన కల్పించాలన్నారు. పర్యాటక, రెవెన్యూ, సివిల్ సప్లైస్, డిజిటల్ సేవలు, మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యం వంటి అన్ని రంగాల్లో సమన్వయంతో పనిచేస్తూ, పారదర్శకత, సమర్థతతో ప్రజలకు సేవలు అందించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సచివాలయాల ప్రాధాన్యతను గుర్తించి సేవలను విస్తృతం చేయాలన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టుకు చేరుకునే విధంగా హైదరాబాద్, బెంగళూరులలో మాదిరిగా విశాఖ నుంచి కనెక్టవిటీ ఏసీ బస్సు సర్వీసులను నడపాలని, దానికి అవసరమైన అధ్యయనం చేసి నివేదించాలని ఆర్టీసీ ఆర్.ఎం.ను ఆదేశించారు. దక్షిణ నియోజకవర్గంలో ప్రతిపాదించిన రైతు బజారు ఏర్పాటు విషయంలో సంబంధిత అధికారులు చొరవ చూపాలని సూచించారు. అధికారులందరూ ఒక బృందంగా కలిసి ప్రణాళికాబద్ధంగా, వేగవంతంగా పనిచేసి విశాఖపట్నం జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, అన్ని విభాగాల జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నా వ్యక్తిత్వాన్ని విమర్శించే

# హక్కు మీకు లేదు

**ఆత్మగౌరాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు.**

**ఒకరిని విమర్శించాలంటే ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలి. డాక్టర్. రాజశేఖర్**

**నర్సీపట్నం ప్రత్యేక ప్రతినిధి - జయ జయహే :**



ఇతరుల ఆత్మగౌరాన్ని దెబ్బతీసేలా విమర్శించే హక్కు మీకు ఎవరిచ్చారు అంటూ వైఎస్ఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్. రాజశేఖర్ స్థానిక వైసీపీ నాయకుల పై మండిపడ్డారు. డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన శారద హాస్పిటల్ ప్రారంభోత్సవానికి అతిథిగా నన్ను ఆహ్వానించడం జరిగిందన్నారు. ప్రారంభోత్సవానికి విచ్చేసిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడును అనుకోని విధంగా హాస్పటల్ ప్రారంభోత్సవంలో కలవడం జరిగిందని , అలాగే మరిడమ్మ జాతర సందర్భంగా గరగలు మా ప్రాంతానికి వచ్చినప్పుడు చింతకాయల విజయ్ సాధారణంగా కలిశారని దీనిని బూతద్దంలో చూపుతూ స్థానిక వైసీపీ నాయకులు సోషల్ మీడియాలో మాపై అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని హితవు చేశారు. మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డితో కలిసి కాంగ్రెస్ పార్టీకి సేవలందించామని , ఇదే క్రమంలో జగన్మోహన్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీ స్థాపించినప్పటి నుండి వైసిపి పార్టీలో కొనసాగుతున్నామని తెలిపారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి నర్సీపట్నంలోని మా ఇంటి నుండి ఓదార్పు యాత్రను మొదలు పెట్టడమే కాకుండా మా నూతన హాస్పిటల్ డాక్టర్ వైఎస్ఆర్ హాస్పిటల్ కూడా ప్రారంభించడం జరిగిందని గుర్తు చేశారు. ఆది నుండి వైసీపీ పార్టీలో క్రమశిక్షణతో పాటు నిబద్ధతతో కలిగి ఉన్నానని అలాంటి నా వ్యక్తిత్వాన్ని కొంతమంది స్వార్థ నాయకులు వారి స్వార్థం కోసం మాపై దుష్ప్రచారం చేయడం తగదని సూచించారు. వైసీపీ పార్టీకి మేము ఎప్పుడు కూడా కట్టుబడి ఉంటామని , వైయస్ జగన్మోహన్ రెడ్డికి మాకు సత్సంబంధాలు కలిగి ఉన్నాయని ఎవరికి భయపడేది లేదని ఈ సందర్భంగా తెలియజేశారు.

## చోడవరం నియోజవర్గ జనసేన

# వీర మహిళగా రమాదేవి

**చోడవరం ఏప్రిల్ 7 జయ జయ హే**



**చోడవరం నియోజకవర్గ జనసేన వీర మహిళ అధ్యక్షురాలుగా మండలంలోని ఖండిపల్లి గ్రామానికి చెందిన నందవరపు రమాదేవిని నియమిస్తూ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పివీఎస్ ఎన్ రాజు ఆదేశాలు జారీ చేశారు. రమాదేవి నియోజకవర్గంలో పార్టీ పరంగా అందిస్తున్న సేవలను గుర్తించి అధిష్టానం వర్గం ఆదేశాల మేరకు ఆమెను నియోజకవర్గం వీర మహిళగా నియమించినట్టు రాజు తెలిపారు.**



# ఆర్టీసీ బస్సుల సమస్య పరిష్కరించండి

**మాడుగుల, ఏప్రిల్ 7 జయ జయహే**

మాడుగుల ఆర్టీసీ బస్సులు సమస్య పరిష్కారం చేయాలని కోరుతూ మంగళవారం మండల సతీష్ ఆధ్వర్యంలో స్థానికులు తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. పాడేరు వెళ్ళే ప్రతిబస్సు మాడుగుల మీదుగా వెళ్ళాలనీ,ఎస్ఆర్ లో మాడుగుల స్టేజ్ రాయాలనీ,విజయనగరం,తురువోలు బస్సులు పునరుద్ధరించాలని కోరారు. అలాగే గతంలో మాదిరిగా పల్లె వెలుగు బస్సులు నిర్వహించాలని,స్థానిక బస్టాండ్ లో బస్ టైం టేబుల్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గత కొంతకాలంగా ఈ సమస్య గురించి మొరపెట్టుకుంటున్న ప్రభుత్వం, అధికారులు స్పందించకపోవడం విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# జగన్‌కు ఏబిఎన్ ఆర్ కె క్షమాపణ చెప్పాలి: పెండ్ర వీరన్న

**పశ్చిమ గోదావరి (జయ జయహే)**



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మహిళలను అసభ్యకరంగా ముద్రిస్తూ ఏ బి ఎన్ రాధాకృష్ణ బూతు రాతలు రాయటం జరిగింది ఆ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున, హైదరాబాద్ ఆంధ్రజ్యోతి ప్రధాన కార్యాలయాన్ని ముట్టడించి, ఏబీఎన్ రాధాకృష్ణ క్షమాపణ చెప్పాలని. శాంతియుత నిరసన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ సందర్భంగా ఆ కార్యక్రమంలో ఉన్న దళిత శాసనసభ్యులు తాడిపత్రి చంద్రశేఖర్ని, బీసీ సామాజిక వర్గానికి చెందిన శాసనమండలి సభ్యులు మరియు రాష్ట్ర ఆ పార్టీ బిసి విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాచుగుల్ల రమేష్ యాదవ్ ను , పోలీసులు దౌర్జన్యంగా మెడ మీద చేయి వేసి గెంటివేత అసభ్యకరంగా మాట్లాడటం జరిగింది, ఈ విషయం తెలుసుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంబీసీ విభాగం రాష్ట్ర అధ్యక్షులు, ఆ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, ఎంబీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పెంద్ర వీరన్న పశ్చిమగోదావరి జిల్లా ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏబీఎన్ రాధాకృష్ణ ఆంధ్రజ్యోతి పత్రికను క్యాలెండర్ గా మార్చి. కూటమి ప్రభుత్వానికి. చంద్రబాబు నాయుడు కు ప్రసారానికి మాత్రమే ఉపయోగపడుతుందని. చంద్రబాబు నాయుడు ఆనందం కోసమే, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పై ఆ పార్టీ నాయకుల భార్యలపై అసభ్యకరమైన రాతలు రాశారని అలాంటి పరిస్థితుల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆంధ్రజ్యోతి కార్యాలయం దగ్గర శాంతియుతంగా నిరసన చేస్తున్న ఆ పార్టీ నాయకులను పోలీసులను అడ్డంపెట్టుకుని కూటమి అరాచక పాలన నడిపిస్తుందని, అక్కడ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి , సీఎం చంద్రబాబు నాయుడు కి వత్తాసు పలుకుతున్నారని పెంద్ర వీరన్న అన్నారు, మాజీ సీఎం జగన్ కి ఏబీఎన్ రాధాకృష్ణ క్షమాపణ చెప్పకపోతే. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తగిన గుణపాఠం చెబుతుందని ఆయన హెచ్చరించారు,




## ఇంజనీరింగ్ పనుల నాణ్యతలో

# రాజీ పడొద్దు...!

**వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్**

**ఏప్రిల్ 7, జయ జయహే**

ఇంజనీరింగ్ పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడాల్సిన పని లేదని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ అన్నారు. మంగళవారం సమావేశ మందిరంలో మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్‌తో కలిసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది విధి నిర్వహణ పట్ల అంకిత భావంతో పని చేయాలన్నారు. ఇంజనీరింగ్ విభాగంలో అర్హులైన వారికి పదోన్నతులు కల్పించామని, అందువల్ల ఉద్యోగులంతా తమ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. నిర్దేశిత గడువులోగా అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయాలని, నాణ్యతలో ఎలాంటి రాజీ వద్దని ఆదేశించారు. తద్వారా సంస్థ పేరుని ఇనుమడింపచేయాలని కోరారు. ప్రధానంగా పర్యాటక ప్రాంతాల్లో అన్ని ప్రాజెక్టులు, కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణం, రహదారులు నిర్మాణం, కార్యాలయ నిర్వహణ ఇలా అన్నింటినీ నిత్యం పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ మాట్లాడుతూ ప్రస్తుతం చేపడుతున్న అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పనకి సంబంధించి సమీక్షించారు. పనుల స్థితిని తెలుసుకున్నారు. పనులను మరింత వేగవంతం చేసేందుకు ఆయా విభాగాల అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ముఖ్య ఇంజనీర్ వినయ్ కుమార్, ఎస్ ఈ లు భవాని శంకర్, మధు, ఈ ఈ లు, డి ఈ లు, ఎ ఈ లు పాల్గొన్నారు.




# ఆరోగ్యంపై దృష్టి సారించాలి

**విజయనగరం (జయ జయహే)**

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా విజయనగరం తిరుమల మెడికవర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ తారక రవి కిరణ్, ఐసీయూ స్పెషలిస్ట్ డాక్టర్ జగదీష్ లు పలు రకాలైన సూచనలు చేశారు. వారు తిరుమల మెడికవర్ ఆస్పత్రిలో మీడియాతో మాట్లాడారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా టుగెదర్ ఫర్ హెల్త్ స్టాండ్ విత్ సైన్స్ అనే నినాదంతో ఈ ఏడాది ముందుకు వెళుతుందని చెప్పారు. ఆరోగ్యంపై దృష్టి సారించాలని అన్నారు. పిల్లలకి చిన్ననాటి నుంచి మంచి ఆహారపు అలవాట్లు నేర్పాలని తల్లిదండ్రులకు సూచించారు. ఒత్తిడి లేకుండా రెగ్యులర్ గా ఎక్సర్ సైజు చేసుకోవాలన్నారు. బయట ఆహారాన్ని తీసుకోకూడదని ఇంటిలో వండిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. మీడియా సమావేశంలో సెంటర్ హెడ్ నాగ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సర్పంచ్‌ను సన్మానించిన

# సచివాలయ సిబ్బంది

**కొయ్యూరు :(జయ జయహే )న్యూస్ ఏప్రిల్ 08.**

మండలంలోని చిడిపాలెం పంచాయతీ సర్పంచ్ నత్తూరు సోమన్న దొర దంపతులకు సచివాలయ సిబ్బంది సచివాలయంలో దుస్సాలువాతో సచివాలయం వద్ద ఘనంగా సన్మానించారు. గత ఐదు సంవత్సరాలు పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాల సహాయ సహకారాలు, అందించి, సచివాలయ సిబ్బందికి, పంచాయతీ ప్రజలకు అందించినందుకు గాను, సన్మానించామని సచివాలయ సిబ్బంది తెలిపారు. సచివాలయ సిబ్బంది, ఐదు సంవత్సరాల పాటు వారి యొక్క అన్ని విధాల సహాయ సహకారాలు. అందజేసినందుకు సర్పంచ్ సచివాలయం సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తో పాటు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# నీటి సంరక్షణకు 'జలధార' ఉద్యమం






## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

### రాష్ట్ర వ్యాప్తంగా వంద రోజుల కార్యాచరణ

### కాలువలు, చెరువుల్లో పూడికతీతలు, మరమ్మతులు

**సోమందేపల్లి/శ్రీసత్యసాయి (జయ జయహే)**

నీటితోనే సంపద సృష్టించొచ్చాలనేది సీఎం చంద్రబాబు సంకల్పమని, అందుకనే ప్రతి నీటి బొట్టునూ సద్వినియోగం చేసుకోవాలన్న లక్ష్యంతో జలధార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, సాగునీటి కాలువల్లో పూడికతీత, మరమ్మతులు, ఇంకుడు గుంతల నిర్మాణం వంటి పనులను ఈ కార్యక్రమంలో చేపట్టనున్నారు. రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదలకు రైతులు, సాగునీటి సంఘాల భాగస్వామ్యంతో కలిసి వంద రోజుల ప్రణాళికలను రూపొందించారన్నారు. శ్రీసత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం చాలకూరు గ్రామం సమీపంలోని చెరువులో సోమవారం ఏర్పాటు చేసిన జలధార కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో నీటి సంరక్షణకు పెద్ద ఎత్తు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా నీటి సంరక్షణకు 100 రోజుల పాటు జలధార ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యాచరణ ద్వారా రాష్ట్రంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపుదలతో ప్రతి ఎకరాకూ సాగునీరందించాలన్నది ప్రధాన ఉద్దేశమన్నారు. వంద రోజుల పాటు సాగే ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చెరువులు, సాగునీటి కాలువల్లో పూడికతీతలతో పాటు మరమ్మతులు, ఇంకుడు గుంతలు తవ్వుతామన్నారు. ప్రతి నీటి బొట్టునూ ఒడిసిపట్టి, భూగర్భ జలాలను పెంచడం, తక్కువ నీటితో ఎక్కువ పంట పండించే విధానాన్ని (డ్రిప్ ఇరిగేషన్) ప్రోత్సహించడం, చెరువుల్లోని మట్టిని పొలాలకు తరలించడం, పంట కుంటల నిర్మించడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. నీటి సంరక్షణను ఉద్యమం చేపట్టామని, రైతులు, సాగునీటి సంఘాల భాగస్వామ్యంతో నీటి సంరక్షణ ఉద్యమం చేపట్టామన్నారు. రాష్ట్రాన్ని కరవు రహిత ప్రాంతంగా తీర్చిదిద్దాలన్నదే కూటమి ప్రభుత్వం ప్రధాన ఉద్దేశమన్నారు.




# కంచరపాలెం గంజాయి బ్యాచ్ బరితెగింపు

### - పట్టించుకోని స్థానిక పోలీసులు

### - ఒంటరి మహిళలే లక్ష్యంగా రౌడీమూకలు

**కంచరపాలెం, ఏప్రిల్ 7, జయ జయహే :**

కంచరపాలెం రైతు బజార్ వెనుక జాతీయ రహదారి ప్రాంతంలో రౌడీ మూకల ఆగడాలు అలజడి రేపుతున్నాయి. గంజాయి మత్తులో ఉన్న రౌడీలు అక్కడే తిష్ట వేసి మహిళలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. కొండ పై భాగం నుంచి ఏ పనికైనా కిందికి వచ్చే మహిళలు, అమ్మాయిలను లక్ష్యంగా చేసుకుని వేధిస్తున్నారు. వారి వెంట పడుతూ ఆట పట్టించడం...లేదంటే పైశాచిక ఆనందం కోసం వారితో అసభ్యంగా ప్రవర్తించే సంఘటనలు నిత్యకృత్యం. రైతు బజార్ వెనుక ప్రాంతంలో వీధి లైట్లను కూడా వారే పగలగొట్టేసి చీకటి రాజ్యంలో వాళ్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఈ మార్గంలో నడవాలంటేనే భయమేస్తోందని మహిళలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అక్కడే పోలీస్ విజిలెన్స్ విభాగం ఉన్నప్పటికీ తమకెందుకులే అన్న రీతిన ఆ పోలీసులు ఉండడంతో వీరి ఆగడాలకు అంతు లేకుండా పోతోంది. మద్యం, గంజాయి, సిగరెట్లు తాగుతూ బండబూతులు తిట్టుకుంటూ అలజడి రేపుతున్నారు. చీకటి పడితే వారు మరింత ప్రతాపం చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కంచరపాలెం పోలీసులకు ఈ అల్లరి రౌడీ మూకల ఆగడాలు గురించి తెలిసినప్పటికీ వాళ్లతో చాకిరీ చేయించుకుంటూ చెట్టాపట్టాలేసుకుని తిరుగుతుండడం కారణంగానే వారి ఆగడాలు మరింత శృతిమించుతున్నాయని బాధితులు ఆందోళన చెందుతున్నారు. గంజాయి బ్యాచ్ కావడంతో చీకటి పడితేనే మహిళలు అక్కడ బయటకు రావడానికి భయపడుతున్నారు. వారి ఆగడాలపై ఫిర్యాదు చేసేందుకు కూడా మహిళలు భయపెడుతున్నారంటే వాళ్ల పరిస్థితిని అర్థం చేసుకోవచ్చని స్థానికులు అంటున్నారు.



# గూగుల్ డేటా సెంటర్ భూ బాధితుల హామీ నెరవేరుస్తాం

### తర్లువాడ రైతులకు గంటా భరోసా

**విశాఖపట్నం, ఏప్రిల్ 7, జయ జయహే**

రాష్ట్ర ప్రగతిని మార్చే గేమ్ చేంజర్ గూగుల్ డేటా సెంటర్ కోసం భూములిచ్చిన రైతుల త్యాగాన్ని ప్రభుత్వం మర్చిపోదని, చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం తర్లువాడ రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈనెల 28 న గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపనకు ముందే నష్ట పరిహారం, భూములు, ఉపాధి కల్పన వంటివి అందించాలని రైతులు విన్నవించారు. గుడిలోవ నుంచి గూగుల్ డేటా సెంటర్ కు నిర్మిస్తున్న రోడ్డు కోసం 2.5 ఎకరాలు తీసుకుని పనులు ప్రారంభించినప్పటికీ ఇప్పటి వరకూ రెవిన్యూ అధికారులు తమతో పరిహారం గురించి చర్చించలేదని ఇద్దరు రైతులు ఫిర్యాదు చేయగా గంటా శ్రీనివాసరావు వెంటనే ఎమ్మార్వో శ్రీనుబాబుతో మాట్లాడి సర్వే చేసి ఎంత భూమి తీసుకున్నది తేల్చి.. పరిహారం ఫైలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రెవిన్యూ రికార్డుల్లో పేర్లు తప్పు పడ్డాయన్న కారణంతో నష్ట పరిహారం ఇవ్వలేదని కొందరు.. భూ హక్కులపై రెండు కుటుంబాల మధ్య వివాదం నడుస్తుండగా సంబంధం లేని మూడో వ్యక్తి పేరును రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేసేశారని మరికొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జిరాయతీ భూమికి, డి పట్టా భూమికి ఒకే పరిహారాన్ని ప్రకటించడం పట్ల ఇంకో రైతు అభ్యంతరం ప్రకటించారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు 51 మందికి జాతీయ రహదారి వెంబడి షాపింగ్ కాంప్లెక్స్ లో 20 – 25 సైజు షాపులు.. కుటుంబానికి ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగం.. 620 మందికి 3 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు.. ఇవ్వాలని రైతులు కోరారు. ఎకరా డి పట్టా భూమికి 20 సెంట్ల చొప్పున ప్రభుత్వం ప్రకటించిన భూమి పత్రాలనూ శంకుస్థాపనకు ముందే ఇవ్వాలన్నారు. వీటిపై గంటా స్పందిస్తూ ప్రభుత్వం చెప్పిన ప్రతీ హామీని అమలు చేస్తామని, ఇందులో ఎలాంటి అపోహలకు తావు లేదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో చిక్కాల విజయ్ బాబు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, బాలి అయ్యప్ప, మజ్జి శ్రీను, కోరాడ ఆదినారాయణ, బంకు రాజు తదితరులు పాల్గొన్నారు



# ప్రతి హామీ నెరవేరుస్తాం

### తర్లువాడ రైతులకు గంటా భరోసా

**విశాఖపట్నం, ఏప్రిల్ 7 (జయ జయహే)**

రాష్ట్ర ప్రగతిని మార్చే గేమ్ చేంజర్ గూగుల్ డేటా సెంటర్ కోసం భూములిచ్చిన రైతుల త్యాగాన్ని ప్రభుత్వం మర్చిపోదని, చెప్పిన ప్రతి హామీని నెరవేరుస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ కార్యాలయంలో మంగళవారం తర్లువాడ రైతులతో ఆయన సమావేశమయ్యారు. ఈనెల 28 న గూగుల్ డేటా సెంటర్ శంకుస్థాపనకు ముందే నష్ట పరిహారం, భూములు, ఉపాధి కల్పన వంటివి అందించాలని రైతులు విన్నవించారు. గుడిలోవ నుంచి గూగుల్ డేటా సెంటర్ కు నిర్మిస్తున్న రోడ్డు కోసం 2.5 ఎకరాలు తీసుకుని పనులు ప్రారంభించినప్పటికీ ఇప్పటి వరకూ రెవిన్యూ అధికారులు తమతో పరిహారం గురించి చర్చించలేదని ఇద్దరు రైతులు ఫిర్యాదు చేయగా గంటా శ్రీనివాసరావు వెంటనే ఎమ్మార్వో శ్రీనుబాబుతో మాట్లాడి సర్వే చేసి ఎంత భూమి తీసుకున్నది తేల్చి.. పరిహారం ఫైలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రెవిన్యూ రికార్డుల్లో పేర్లు తప్పు పడ్డాయన్న కారణంతో నష్ట పరిహారం ఇవ్వలేదని కొందరు.. భూ హక్కులపై రెండు కుటుంబాల మధ్య వివాదం నడుస్తుండగా సంబంధం లేని మూడో వ్యక్తి పేరును రెవిన్యూ రికార్డుల్లో నమోదు చేసేశారని మరికొందరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. జిరాయతీ భూమికి, డి పట్టా భూమికి ఒకే పరిహారాన్ని ప్రకటించడం పట్ల ఇంకో రైతు అభ్యంతరం ప్రకటించారు. ప్రభుత్వం హామీ ఇచ్చినట్టు 51 మందికి జాతీయ రహదారి వెంబడి షాపింగ్ కాంప్లెక్స్ లో 20 శ 25 సైజు షాపులు.. కుటుంబానికి ఒక అవుట్ సోర్సింగ్ ఉద్యోగం.. 620 మందికి 3 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు.. ఇవ్వాలని రైతులు కోరారు. ఎకరా డి పట్టా భూమికి 20 సెంట్ల చొప్పున ప్రభుత్వం ప్రకటించిన భూమి పత్రాలనూ శంకుస్థాపనకు ముందే ఇవ్వాలన్నారు. వీటిపై గంటా స్పందిస్తూ ప్రభుత్వం చెప్పిన ప్రతీ హామీని అమలు చేస్తామని, ఇందులో ఎలాంటి అపోహలకు తావు లేదని స్పష్టం చేశారు. ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి, ఏపీఐఐసీ ఎండీ, ప్రస్తుత జిల్లా కలెక్టర్, పూర్వ జిల్లా కలెక్టర్ లతో ఫోన్ కాన్ఫరెన్స్ లో మాట్లాడి రైతుల తన దృష్టికి తెచ్చిన అంశాలన్నింటికీ పరిష్కారం కనుగొంటామని ఆయన పేర్కొన్నారు. భూమి తీసుకుంటున్న గూగుల్ సంస్థ లాగానే, భూములిస్తున్న రైతు కూడా సంతోషంగా ఉండేలా పరిహారం ఉండాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేసిన బాటలో ముందుకెళ్తున్నామని వివరించారు. నష్టపరిహారం ఇతర ప్రయోజనాల అంశాల్లో అధికారుల నుంచి సరైన స్పందన ఉండడం లేదని ఒక దశలో ఆగ్రహించిన రైతులు.. ఎలాంటి నష్టం కలుగకుండా చూసుకుంటానని గంటా చెప్పడంతో శాంతించారు. టీడీపీ ప్రభుత్వం.. గంటా ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తుండడం వల్లే పరిహారం విషయంలో అసంతృప్తి ఉన్నా కోర్టులను ఆశ్రయించలేదని రైతులు పేర్కొన్నారు. కార్యక్రమంలో చిక్కాల విజయ్ బాబు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, బాలి అయ్యప్ప, మజ్జి శ్రీను, కోరాడ ఆదినారాయణ, బంకు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎఫ్‌డీబీ ప్రాంతీయ కార్యాలయానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్

### మత్స్యకారులకు విస్తృత ప్రయోజనాలు

### మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి

**అమరావతి, ఏప్రిల్ 7: (జయ జయహే)**



అమరావతిలో నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాయబట్టే ఎన్ఎఫ్‌డీబీ ఏర్పాటుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలో ప్రముఖ ఆక్వాకల్చర్ రాష్ట్రంగా ఉండటంతో అమరావతిలో పూర్తి స్థాయి ప్రాంతీయ కేంద్రం ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటుకు అవసరమైన భూమి, ప్రాథమిక మౌలిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం అందించాలని కేంద్ర మత్స్య శాఖ మంత్రి రాజీవ్ రంజన్ సింగ్ లేఖ ద్వారా తెలియజేశారని మంత్రి వెల్లడించారు. దేశంలో ఆక్వాకల్చర్ రంగంలో అగ్రగామి రాష్ట్రంగా నిలిచిన ఆంధ్రప్రదేశ్‌కు ఇది కీలక ముందడుగు అని, రాష్ట్ర మత్స్యరంగ అభివృద్ధికి ప్రధాన కేంద్రంగా మారనుందని తెలిపారు. మత్స్యకారులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నూతన సాగు పద్ధతులు, నాణ్యమైన విత్తనాలు, ఫీడ్ మేనేజ్‌మెంట్, వ్యాధి నియంత్రణపై శిక్షణలు స్థానికంగా అందుబాటులోకి రానున్నాయి. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఆర్థిక సహాయం వేగవంతంగా చేరేలా సహకరిస్తుంది. ప్రాసెసింగ్, నిల్వ, రవాణా, ఎగుమతుల రంగాల్లో సాంకేతిక మద్దతు లభించడం ద్వారా మత్స్య ఉత్పత్తుల నాణ్యత మెరుగుపడుతుంది. మార్కెటింగ్ అవకాశాలు విస్తరించడంతో దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం బలపడుతుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరిగి, యువతకు కొత్త ఉపాధి మార్గాలు అందుబాటులోకి వస్తాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

# ఆంధ్రజ్యోతిపై దాడిని తీవ్రంగా ఖండించిన సానా సతీష్ బాబు

**ఢిల్లీ (జయ జయహే) అమరావతి**



హైదరాబాద్‌లోని ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నేతలు, రౌడీ మూకలు కలిసి చేసిన దాడిని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఇటువంటి గూండాగిరీ చర్యలకు ఎలాంటి స్థానం లేదని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం పత్రిక ప్రకటనను విడుదల చేస్తూ హైదరాబాదులో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి కార్యాలయంపై వైసీపీ నాయకులు దాడి చెయ్యడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. మీడియాపై దాడులు చేయడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ముఖ్యంగా ప్రజాప్రతినిధులైన ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులే స్వయంగా రౌడీ మూకలను వెంట తీసుకెళ్లి దాడులకు దిగడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. ఆంధ్రజ్యోతి మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ గత ఐదేళ్లుగా ఎన్నో ఒత్తిళ్లు, ఇబ్బందులు ఎదుర్కొంటూ కూడా ధైర్యంగా నిలబడి ప్రజలకు నిజాలను తెలియజేస్తున్నారని ప్రశంసించారు. అమరావతి అంశంపై వైసీపీ చేస్తున్న చర్యలను ఆధారాలతో ప్రశ్నిస్తుంటే, సమాధానం చెప్పలేక దాడులకు దిగడం వారి పిరికిపంద వైఖరికి నిదర్శనం అని విమర్శించారు

# రైతుల్లో ల్యాండ్ టైటలింగ్ యాక్టు ప్రకంపనలు

### ప్రచారం ఖర్చుతో రెండు మెడికల్ కాలేజీల నిర్మించవచ్చు

### పాస్ బుక్ ల పంపిణీ కార్యక్రమంలో గంటా విమర్శలు

**ఆనందపురం, ఏప్రిల్ 7(:జయ జయహే)**






క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో హద్దులు సహా మొత్తం భూమి వివరాలు తెలిపే పాస్ బుక్ ను రాజముద్రతో ప్రభుత్వం అందిస్తుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. ఆనందపురం మండలం మామిడిలోవ పంచాయతీలో మంగళవారం నవీకరించిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఆయన రైతులకు పంపిణీ చేశారు. పొరపాట్లు లేని పాస్ పుస్తకాలను ఆయా భూ యజమానులకు ప్రతి నెల అందిస్తున్నామన్నారు. వైసీపీ హయంలో జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టు రైతులకు కంటి మీద కునుకు లేకుండా చేసిందని పేర్కొన్నారు. పట్టాదార్ పాస్ బుక్ లు, సర్వే రాళ్ల పై ఫోటోల కోసం జగన్మోహన్ రెడ్డి రూ. 700 కోట్ల వృధా ఖర్చు చేశారని, ఆ సొమ్ముతో 2 మెడికల్ కాలేజీలు, 10 హైస్కూల్స్ నిర్మించవచ్చని తెలిపారు. వారసత్వంగా వచ్చిన భూమి పత్రాలంటే రైతులకు సెంటిమెంట్ అని, జగన్ వారి భావోద్వేగాలతో పరిహాసమాడారని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి రూ. 10 లక్షల కోట్ల అప్పు ఉందని, ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. అనుభవజ్ఞుడైన నాయకుడు ముఖ్యమంత్రిగా ఉండడం వల్ల ఆలస్యం కాకుండా జీతాలివ్వడం సహా రూ. వేల కోట్లతో అభివృద్ధి పనులు చేసుకుంటున్నామని వెల్లడించారు. బోని, ముచ్చర్ల, శిర్లపాలెం తదితర గ్రామాల్లో ఇనాం సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఎమ్మార్వో ఎస్.సూరిబాబు, ఎంపీడీఓ జానకి, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, ఘట్టమనేని సుభాష్ చంద్రబోస్, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, బలిరెడ్డి మల్లికార్జునరావు, కంటుభుక్త రామానాయుడు, శాఖారి శ్రీనివాస్, కాకర్లపూడి శ్రీకాంత్ రాజు, లొడగల వెంకట్రావు, కాకర రమణ, కర్రి శ్రీనివాస్, మహంతి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణకు డిమాండ్

**రాజమహేంద్రవరం, జయజయహే ప్రతినిధి:**




రాజమహేంద్రవరం నగరంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం కల్పించిన హక్కులను దెబ్బతీసే విధంగా దేశంలో పాలన కొనసాగుతోందని పలు రాజకీయ పార్టీలు, క్రైస్తవ సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజమండ్రి అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ అధ్యక్షతన కృష్ణసాయి కళ్యాణ మండపంలో ఈ సమావేశం జరిగింది.సమావేశంలో కాంగ్రెస్ రాజమండ్రి పార్లమెంట్ కోఆర్డినేటర్ టీకే విశ్వేశ్వరరెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకుడు టి. మధు, సిపిఎం జిల్లా కార్యదర్శి టి. అరుణ్, చాంబర్ మాజీ అధ్యక్షుడు అశోక్‌కుమార్ జైన్, కెకె సంజీవరావు, ప్రజా సంఘాల ఐక్యవేదిక వ్యవస్థాపకుడు దేశిరెడ్డి బలరామ నాయుడు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు తాళ్లూరి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.వక్తలు మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరికీ తన మతాన్ని స్వేచ్ఛగా అనుసరించే హక్కు రాజ్యాంగం కల్పించిందని పేర్కొన్నారు. అయితే మతం మారితే రిజర్వేషన్లు కోల్పోవాలనే పరిస్థితి రావడం దురదృష్టకరమని విమర్శించారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు తీర్పును తీవ్రంగా ఖండిస్తూ, కేంద్ర ప్రభుత్వం దీనిపై పునర్విమర్శ చేపట్టాలని డిమాండ్ చేశారు.పార్లమెంట్‌లో చర్చించి రాజ్యాంగ సవరణ ద్వారా దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని కోరారు. దేశవ్యాప్తంగా ఈ అంశంపై పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య హక్కులను కాపాడేందుకు అఖిలపక్షంగా ముందుకు వస్తామని స్పష్టం చేశారు.అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్లు పునరుద్ధరించే వరకు పోరాటం కొనసాగుతుందని ప్రకటించారు. అలాగే రాజమహేంద్రవరం నగరపాలక సంస్థకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని తీర్మానం చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మార్టిన్ లూథర్, డాక్టర్ వడయార్, బెజవాడ రంగారావు, అలాగే ఇతర నాయకులు పవన్, కొండలరావు, కూండ్రపు రాంబాబు, పూర్ణిమారాజ్, సింధియా రాణి, శ్రీనివాస్, యాళ్ల వీరభద్రరావు, నిల్లా వీర్రాజు, తాడి సూరిబాబు, బర్రే సుబ్రహ్మణ్యం, నల్లా రామారావు తదితరులు హాజరయ్యారు.



## మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిని కలిసిన సనపల

**తాడేపల్లి: (జయ జయహే)**

విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని విశాఖ జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్ తాడేపల్లి లోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని జగన్ సనపలకు తెలిపారు.



## మంగళగిరి గ్రీవెన్స్‌లో వినతులు స్వీకరించిన పివిజి

**మాడుగుల ఏప్రిల్ 7 జయ జయహే**

మంగళగిరి తెలుగు దేశం పార్టీ కేంద్ర కార్యాలయశీలో మంగళవారం నిర్వహించిన ప్రజా దర్బార్ గ్రీవెన్సెస్ లో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్, మంత్రి బాల వీరాంజనేయ స్వామి పాల్గొని ప్రజల నుంచి వినదల స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను క్షుణంగా ఆలకించి వారి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. వాటి పరిష్కారానికి ప్రభుత్వపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కుమార్తె తెలిపారు.

## డాక్టర్ రామ్‌కుమార్ వైద్య సేవలు అమోఘం

**- నిరాశ్రయులకు ఉచిత వైద్య సేవలు**

**- ప్రారంభించిన విశాఖ సీపీ శంఖ బ్రత బగ్చీ**

**విశాఖపట్నం, ఏప్రిల్ 7, జయ జయహే**



లక్ష్మీగాయత్రి పేరిట ట్రస్టు, ఆస్పత్రి ప్రారంభించి 600వరకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించిన డాక్టర్ కాండ్రేగుల వెంకట రామ్‌కుమార్ సేవలు అభినందనీయమని పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బగ్చీ కొనియాడారు. అక్కయ్యపాలెం లక్ష్మీ గాయత్రి ఆసుపత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టీసీ కాంప్లెక్సు సమీపంలో ఉన్న నిరాశ్రయ గృహంలో ఉచిత వైద్య సేవల్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రతి నెలా పేదల ఆరోగ్యం కోసం శిబిరాల్ని ఏర్పాటు చేసి, ఉచితంగా వైద్యం, మందులు అందజేస్తున్న రామ్‌కుమార్‌ను అభినందించారు. ఈ సారి ప్రత్యేకంగా నిరాశ్రయుల కోసం డాక్టర్ రామ్‌కుమార్ 20 బియ్యం బస్తాల్ని కూడా అందజేయడం పేదల పట్ల వారికి ఉన్న ఔదార్యం తెలియజేస్తుందన్నారు. ఇలా ప్రతి నెల కూడా 20 బియ్యం బస్తాలని ఇస్తామని డాక్టర్ రామ్ కుమార్ హామీ ఇచ్చారు. ఆపరేషన్ జ్యోతిర్గమయ'లో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టి మందుల్ని అందుబాట్లో ఉంచడంపై పేదలు కృతజ్ఞతలు తెలియజేశారు. పేదలు, వృద్ధులు ఏ అవసరం వచ్చినా తనను సంప్రదించొచ్చని, మందులు నిత్యం అందుబాట్లో ఉంటాయని ఈ సందర్భంగా రామ్‌కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీగాయత్రి ఆస్పత్రి డ్యూటీ డాక్టర్ రమేష్, ఆనంద్, జనసేన పార్టీ డాక్టర్స్ సెల్ ప్రతినిధి వాకా సునీత, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల కఠిన చర్యలు

**రాజమహేంద్రవరం, జయజయహే ప్రతినిధి:**

తూర్పుగోదావరి జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో పోలీసులు కొత్త పద్ధతులను అమలు చేస్తున్నారు. జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు రాత్రి సమయాల్లో డ్రోన్ కెమెరాల ద్వారా ప్రత్యేక నిఘా కొనసాగుతోంది. ఈ చర్యలు జిల్లాలో శాంతి భద్రతలను బలోపేతం చేయడంలో కీలకంగా మారాయి.జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్మానుష్య ప్రాంతాలు, పాడుబడిన భవనాలు, అపార్ట్మెంట్లు, అలాగే నివాస గృహాల పైభాగాలను లక్ష్యంగా చేసుకుని డ్రోన్ కెమెరాలతో పర్యవేక్షణ చేపడుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో జరిగే అసాంఘిక కార్యకలాపాలను గుర్తించి అరికట్టడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యం.బహిరంగంగా మద్యం సేవించడం, గంజాయి వినియోగం, పేకాట, జూదం, ఈవ్ టీజింగ్, చైన్ స్నాచింగ్ వంటి నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులను గుర్తించేందుకు పోలీసులు ఈ సాంకేతికతను సమర్థంగా వినియోగిస్తున్నారు. డ్రోన్ కెమెరాల సహాయంతో దొంగచాటుగా జరిగే చర్యలను సులభంగా గుర్తించి, వెంటనే చర్యలు తీసుకునే అవకాశం కలుగుతోంది.ఈ ప్రత్యేక నిఘా వల్ల నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో భయం పెరిగి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు గణనీయంగా తగ్గే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు. ప్రజల సహకారం కూడా అవసరమని, అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మొత్తానికి, ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ తూర్పుగోదావరి పోలీసులు ప్రజల భద్రత కోసం తీసుకుంటున్న ఈ చర్యలు ఇతర జిల్లాలకు కూడా ఆదర్శంగా నిలుస్తున్నాయి.





## యు.పి.హెచ్.సిలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

**లంకెలపాలెం (జయ జయహే )**

ప్రైమరీ హెల్త్ సెంటర్లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా అగనంపూడి,ఫార్మాసిటీ కాలనీ, లంకెలపాలెం ఏరియాలో స్వర్ణ వార్డు పరిధిలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్ సమక్షంలో విశాఖ పార్లమెంటరీ టిఎన్టియుసి అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణ స్థానిక యూపీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రేవు దివ్యలత ని ఘనంగా సన్మానం చేయడం జరిగినది. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో మానవ అవసరాలకు వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ కీలకమని కరోనా టైం లో ఏఎన్ఎంలు ఆశా వర్కర్స్ తమ ప్రాణాల్ని ఫణంగా పెట్టి కరోనా సోకిన పేషెంట్లకు విశిష్ట సేవలు అందించారని అన్నారు. డాక్టర్ రేవు దివ్యలత మాట్లాడుతూ 1950 సంవత్సరం ఏప్రిల్ 7 వ తేదీన ఐక్యరాజ్యసమితి వైద్య ఆరోగ్య శాఖ నిబంధనలను ఇంప్లిమెంట్ చేసిన తేదీని ప్రపంచ ఆరోగ్య దినోత్సవం గా ప్రకటించడం జరిగినది. నేడు పి ఎం రాష్ట్ర సీఎం ఆరోగ్యం ప్రధాన ప్రాధాన్యతగా ఎన్నో స్కీములు పెట్టి ప్రజలకు సేవ చేస్తున్నారని అన్నారు. స్టీల్ ప్లాంట్ యూనియన్ నాయకులు శనివాడ చిన్నారావు, విశాఖ పార్లమెంటరీ టిడిపి నాయకులు పూడి సత్యరావు, ఏఎన్ఎం లు వరలక్ష్మి రమాదేవి రత్నం ఇందిరా సుహాసిని ఆశ వర్కర్స్ తోకాడ ఈశ్వరమ్మ సరిత జ్యోతి లక్ష్మి పాల్గొన్నారు



## కోవిడ్ ఫైటర్స్‌కు అండగా నిలుస్తాం

**ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ జనరల్ మేనేజర్ హరీష్ బేతా**

**గుంటూరు (జయ జయహే)**

గుంటూరు నగరంలో అనాధ శవాలకు గౌరవ ప్రదమైన అంతిమ సంస్కారాలు నిర్వహించడం, వివిధ ఫంక్షన్లలో మిగిలిపోయిన ఆహారాన్ని సేకరించి, లక్షలాది అనార్థులకు అందించడంతో పాటు మహిళా సాధికారత కోసం కుట్టు మిషన్ల శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేసి 150 మంది మహిళలకు శిక్షణ అందించిన గుంటూరు కోవిడ్ ఫైటర్స్ చారిటబుల్ ట్రస్ట్ కు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అండగా నిలుస్తుందని బ్యాంకు జనరల్ మేనేజర్ హరీష్ బేతా పేర్కొన్నారు. ఈనెల 7వ తేదీ గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో చేయూత ఫౌండేషన్ నిర్వహించిన 60 వేల విలువ చేసే వంట సామాగ్రి వితరణ కార్యక్రమానికి హరీష్ బేతా హాజరై ప్రసంగించారు. హరీష్ బేతా ప్రసంగిస్తూ గుంటూరు నగరంలో అతి పేదలకు తోడ్పడే కార్యక్రమాలను నిర్వహిస్తున్న సేవా సంస్థలకు తోడ్పాటును అందిస్తామని తెలిపారు. ఇటీవలనే అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గా పదవీ విరమణ పొందిన పోలూరి వీరారెడ్డి తన విశ్రాంత జీవితాన్ని సేవా కార్యక్రమాల వైపు మళ్ళించడం, 60 వేల రూపాయల విలువ చేసే వంట సామాగ్రిని తమ మిత్రుల సహకారంతో కోవిడ్ ఫైటర్స్ కు అందజేయడం అభినందనీయమన్నారు. చేయూత ఫౌండేషన్ వ్యవస్థాపకులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ నగరంలో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థలన్నిటిని ఏకత్రాటిపైకి తెచ్చి వాటి అవసరాలను తీర్చడానికి దాతృత్వం గల సేవా తత్పరులతో అనుసంధానం చేసే ప్రక్రియను చేయూత ఫౌండేషన్ చేపడుతుందని తెలిపారు. విశ్రాంత ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ పోలూరి వీరారెడ్డి ప్రసంగిస్తూ సేవా కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని కలుగజేస్తాయని, తమ బ్యాంకు లో పదవీ విరమణ చేసిన 3 వేల మందిని సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం చేసేందుకు కృషి చేస్తామన్నారు.

# మన ఊరు మన జెండా కార్యక్రమంలో పాల్గొన్న- చొక్కాకుల

**సబ్బవరం (జయ జయహే)**





అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సి.ఎం రమేష్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్న మన ఊరు మన జెండా కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి జిల్లా, పెందుర్తి నియోజకవర్గం, సబ్బవరం మండలంలో ఆరిపాక, వేపగుంట లో పర్యటించి జెండా ఆవిష్కరణ చేసారు. పెందుర్తి నియోజకవర్గం, సబ్బవరం మండలం పెదయాతపాలెం లో అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ కిసాన్ మోర్చా అధ్యక్షులు సరగడం శంకరరావు ఆధ్వర్యం జరిగిన మన ఊరు - మన జెండా కార్యక్రమం మరియు పెందుర్తి నియోజకవర్గం, వేపగుంట మండలం లో బిజెపి పార్టీ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గొర్లె రామునాయుడు ఆధ్వర్యంలో జరిగిన మన ఊరూ -మన జెండా కార్యక్రమంలో... బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె . సురేంద్రమోహన్, బిజెపి పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, బిజెపి పార్టీ రాష్ట్ర మీడియా ప్యానల్ లిస్ట్ ఈర్లె శ్రీరామ్మూర్తి, బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు, కార్పొరేటర్ ముమ్మన దేముడు, మార్కెటింగ్ కమిటీ చైర్మన్ ఆవగడ్డ అప్పలనాయుడు, అంతకాపల్లి ఎంపీటీసీ చొక్కాకుల గోవింద, మాజీ ఎంపీపీ రెడ్డి రామునాయుడు, సబ్బవరం మండలం బిజెపి అధ్యక్షుడు గొంప నర్సింగరావు, ఎస్సీ మోర్చా అధ్యక్షులు గౌటివాడ సామ్రాట్ కుమార్, డైరీ డైరెక్టర్ సూర్యనారాయణ, మార్కెటింగ్ డైరెక్టర్ రెడ్డి రామునాయుడు, మండల చక్రవర్తి, రొంగలి బుచ్చిం నాయుడు, సబ్బవరపు చిన్నం నాయుడు, చొక్కాకుల ప్రసాద్, కొల్లి శ్రీను, బర్ల బాబి, జక్కాన దేముడు బాబు, మేడపురెడ్డి హక్కునాయుడు, జట్టి హేమంత్, ఆదిరెడ్డి శ్రీకాంత్ పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డరాదు !



రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్లు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్తికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది. ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మడు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిం దల్లా అధికార పీటం తప్ప, అభివృద్ధి కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ఢంకా బజాయించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి. ఎందుకంటే భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై మేల్కోవాలి. వెంటనే ఖండించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడిపై విపరీతమైనా ఆరోపణలు ఉన్నాయి. వీటిని ఖండించకపోవడంతో అనుమానాలు మరింతగా బలపడుతున్నాయి. రేవంత్ ఇలాంటి విషయాలపై ఖచ్చితంగా లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఆయన కూడా మూసీలో కొట్టుకు పోవడం ఖాయం. నిర్మాణాత్మక పనులు ఇంకా రేవంత్ మొదలు పెట్ట లేదు. ఎంతసేపు రేషన్ కార్డులు, సన్నబియ్యం, చీరలు, ఫ్రీ బస్సు వంటివే కనిపిస్తున్నాయి. ఇవేవీ అభివృద్ధి కాదని గుర్తించాలి. ఇకపోతే ఆనాడు వైనాట్ 175 అన్న జగన్ ఇప్పుడు మళ్లీ మనదే అధికారం అంటున్నారు. తెలంగాణలో కెటిఆర్ కూడా అదే మాట్లాడుతున్నారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ఇక ఉన్నది రెండేళ్ల కాలమని, చివరి సంవత్సరం అంతా ఎన్నికలకే పోతుందని, తన పాదయాత్ర కూడా ఉంటుందని జగన్ నమ్మబలుతుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోరని ఏ పార్టీ అయినా గుర్తించాలి. అధజకారంలో ఉన్నప్పుడు జగన్‌కు మావిగన్ ఆలోచన రాలేదు. అంటే అమరావతి మీద ద్వేషంతో చేస్తున్నదే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. రాజ్యాంగంలో రాష్ట్రాలకు రాజధాని అనే పదం లేదని జగన్ చెప్పడం చూస్తుంటే, ఇలాంటి వ్యక్తిని ఎందుకు ఆదరించాలో ప్రజలు కూడా ఆలోచించాలి. హైదరాబాద్ మహా నగరం నుంచి వస్తున్న ఆదాయంతోనే తెలంగాణ నడుస్తోంది. ఇప్పుడు రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఇది సాధ్యామా అన్నది కూడా ఆలోచించాలి. నగరాలు వాటంతటే అవే రావాలి తప్ప, చేస్తే రావు. అరావతి వేరు...ఫ్యూచర్ సిటీ వేరు అని గుర్తించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం విశాఖపట్నం నుంచి అధికంగా ఆదాయం వస్తోంది. అమరావతి మహా నగరంగా అభివృద్ధి చెందితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి, అందులో కొంత భాగాన్ని విక్రయించి ఆ డబ్బుతో మౌలిక వసతులు కల్పించబోతున్నారు. హైదరాబాద్ ఇప్పటి రూపం సంతరించుకోవడానికి మూడు దశాబ్దాలకు పైగా పట్టింది. అభివృద్ధి అనేది నిరంతర పక్రియ. సంకుచితంగా ఆలోచించేవారు అభివృద్ధి గురించి ఆలోచించలేరు. అందుకే రాజకీయాలు వేరు. అభివృద్ధి వేరు. రాజకీయ పార్టీల నేతలకు దూరదృష్టి ఉండాలి. అభివృద్ధిపై అవగాహన ఉండాలి. వందేళ్ల ముందు గురించి ఆలోచించాలి. అంతేగాని రాజకీయాలతో వెనకేసుకుని బతుకుదామనుకునే వారు పాలకులు కాబోరు.

# అంతర్జాతీయంగా అనిశ్చితి.. ఒడిదుడుకుల్లో స్టాక్ మార్కెట్లు



అంతర్జాతీయ పరిస్థితుల అనిశ్చితి, ముఖ్యంగా పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. ఉదయం ట్రేడింగ్‌లో కీలక సూచీలు క్షీణించాయి. ఉదయం 9:24 గంటల సమయానికి సెన్సెక్స్ సుమారు 529 పాయింట్లు పడిపోయి 73,576 వద్ద ట్రేడవుతుండగా, నిఫ్టీ 155 పాయింట్లు నష్టపోయి 22,813 వద్ద కొనసాగింది. ప్రారంభ దశలో సెన్సెక్స్ 700 పాయింట్లకు పైగా పడిపోవడం గమనార్హం. నిఫ్టీ సూచీలో హిందాల్కో, ఓఎన్‌జీసీ, విప్రో, కోల్ ఇండియా, బజాజ్ ÷నాన్స్ షేర్లు లాభాల్లో నిలిచాయి. మరోవైపు ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మ్యాక్స్ హెల్త్‌కేర్, ఎటర్నల్, ఐషర్ మోటార్స్, ఎంఅండ్ఎం షేర్లు నష్టాలను చవిచూశాయి. ఇక అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువు ముగియడానికి సమయం దగ్గర పడుతుండటంతో గ్లోబల్ మార్కెట్లలో ఉద్రిక్తత నెలకొంది. హర్మూజ్ జలసంధి అంశంపై పరిస్థితులు ఎలాంటి మలుపు తిరుగుతాయోనన్న అనిశ్చితి పెట్టుబడిదారులను ఆందోళనకు గురిచేస్తోంది. ఈ ప్రభావంతో ముడి చమురు ధరలు పెరుగుతూ బ్యారెల్‌కు 110 డాలర్లకు పైగా కొనసాగుతున్నాయి. ఇదే సమయంలో రూపాయి విలువ కూడా బలహీనపడి డాలర్‌తో పోలిస్తే 93.07 వద్ద ట్రేడవుతోంది. మొత్తంగా, గ్లోబల్ టెన్షన్స్, చమురు ధరల పెరుగుదల దేశీయ మార్కెట్లపై ఒత్తిడిని పెంచుతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్లలో లాభాలను ఆర్జించిన దేశీయ సూచీలు మంగళవారం నష్టాలతో ప్రారంభమయ్యాయి. సోమవారం విదేశీ మదుపర్లు రూ. 8 వేల కోట్లకు పైగా విలువైన షేర్లు అమ్మేశారు. అలాగే హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన గడువు సమీపిస్తున్న వేళ పశ్చిమాసియా యుద్ధం ఏ క్షణాన ఏ మలుపు తీసుకుంటుందోననే ఆందోళన నేపథ్యంలో మదుపర్లు అప్రమత్తమయ్యారు. ఈ ఆందోళన కారణంగా అంతర్జాతీయ మార్కెట్లు కూడా నష్టాల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ నష్టాల్లో కదలాడుతున్నాయి. మంగళవారం ఉదయం దాదాపు 400 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత మరో 500 పాయింట్లు కోల్పోయింది. ఆ తర్వాత కాస్త కోలుకుంది. ప్రస్తుతం ఉదయం 10:50 గంటల సమయంలో సెన్సెక్స్ 354 పాయింట్ల నష్టంతో 73,752 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా నష్టాల బాటలోనే సాగుతోంది. సెన్సెక్స్, నిఫ్టీలో వేదాంత, హిందోల్కా, ప్రెస్టేజ్ ఎస్టేట్, విప్రో, ఎంఫసిస్ మొదలైన షేర్లు లాభాల్లో ఉన్నాయి. జుబిలెంట్ ఫుడ్స్, ఫోర్స్ మోటార్స్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, పీజీ ఎలక్ట్రోప్లాస్ట్ మొదలైన షేర్లు నష్టాల బాటలో సాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 266 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 563 పాయింట్ల నష్టంతో ఉంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 92.93గా ఉంది.

# రాజమహేంద్రవరం అంతర్జాతీయ క్రీడా పటంలోకి

## డ్రాగన్ బోట్ లీగ్ 2026కి వేదికగా రాజమండ్రి

**రాజమహేంద్రవరం, జయజయహే ప్రతినిధి:**




రాజమహేంద్రవరం నగరం త్వరలో అంతర్జాతీయ క్రీడా వేదికగా మారబోతోంది. చైనా మూలాలున్న డ్రాగన్ బోట్ క్రీడకు చెందిన ఇంటర్నేషనల్ డ్రాగన్ బోట్ లీగ్-2026 పోటీలు మే 30, 31, జూన్ 1 తేదీల్లో రాజమండ్రిలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. భారతదేశంలో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో ఈ పోటీలు జరగడం విశేషం. ఈ ఈవెంట్‌ను "థింక్ అవుట్ సైడ్" మరియు ఇండియన్ కయాకింగ్ అండ్ కానోయింగ్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ మేరకు మంగళవారం రాజమండ్రిలో లోగో, జెర్సీ, టీజర్, అధికారిక బ్యానర్ మరియు వెబ్‌సైట్‌ను ప్రజాప్రతినిధులు ఘనంగా ఆవిష్కరించారు. సోషల్ మీడియా ప్రమోషన్ కార్యక్రమాలను కూడా ప్రారంభించారు. దాదాపు 2000 ఏళ్ల చరిత్ర కలిగిన డ్రాగన్ బోట్ క్రీడ చైనాలో ప్రారంభమై, టీమ్ స్పిరిట్ మరియు సమన్వయానికి ప్రతీకగా నిలిచింది. ఈ పోటీల్లో సుమారు 25 దేశాల నుంచి క్రీడాకారులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... రాజమండ్రిని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దే దిశగా ఇది కీలక అడుగు అని చెప్పారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ...రాజమండ్రిని క్రీడా రాజధానిగా మార్చే లక్ష్యంతో మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గోదావరి పుష్కరాలు 2027కి నాందిగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. శాప్ చైర్మన్ రవి నాయుడు మాట్లాడుతూ....రాజమండ్రిని వాటర్ గేమ్స్ హబ్‌గా మార్చే లక్ష్యంతో రూ.53 కోట్లతో ఇండోర్ స్టేడియం నిర్మాణం జరుగుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కూడా క్రీడా రంగానికి పూర్తి మద్దతు ఇస్తోందని ఎమ్మెల్సీ సోము వీర్రాజు వెల్లడించారు. ఈ అంతర్జాతీయ ఈవెంట్ ద్వారా రాజమండ్రికి ప్రపంచస్థాయి గుర్తింపు రావడంతో పాటు పర్యాటక రంగానికి భారీ ఊతం లభిస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.




# ఆంధ్ర యూనివర్సిటీ సెంటినరీ సెలబ్రేషన్స్‌పై ర్యాలీ

**చోడవరం ఏప్రిల్ 7 జయ జయహే**

స్థానిక ఉషోదయ డిగ్రీ కళాశాల బిఈడి కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం ఆంధ్ర యూనివర్సిటీ 100 ఏళ్ళు పూర్తి చేసుకున్న శుభ సందర్భంలో జరుగుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఉషోదయ కళాశాల నుంచి కొత్తూరు జంక్షన్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జె. రమణజి,కరస్పాండెంట్ జె.కృష్ణకుమారి , ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్యాంజి, డీన్ ఎస్.వి.వాసు , ప్రిన్సిపల్ ఎస్.ఎన్.నాయుడు, వైస్ ప్రిన్సిపల్ పి.దొరబాబు బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం వి ఎస్ ఎన్ మూర్తి అధ్యాపక బృందం తో పాటు సుమారుగా 400 మంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు వందేళ్ళ పూర్తి-ఆంధ్ర యూనివర్సిటీ దీప్తి, విద్యా వైభవం-ఆంధ్ర యూనివర్సిటీ గౌరవం అంటూ ఆంధ్ర యూనివర్సిటీ పైన ప్రశంసల వర్షం కురిపించారు. అదేవిధంగా ఈ సందర్భంగా ఉషోదయ విద్యాసంస్థ చైర్మన్ జె. రమణాజీ మాట్లాడుతూ ఎంతోమంది విద్యావేత్తలను ప్రముఖులను అందించడమే కాకుండా మన రాష్ట్ర అభివృద్ధిలో కూడా ఆంధ్ర యూనివర్సిటీ ప్రత్యేకమైన పాత్ర వహిస్తూ సామాజిక సేవలను యువకుల భవిష్యత్తులోనూ నిజమైనటువంటి కృషి చేస్తూ ఈ వందల ప్రస్థానంలో దేశానికి, ప్రపంచానికి ఎంతో మంది ప్రముఖ వ్యక్తుల్ని అందించిన ఘనత మన యూనివర్సిటీ ఉందని అందుకు మేము అందరం గర్విస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలన్నీ ఈనెల 26వ తేది ముగుస్తాయని ఆంధ్ర యూనివర్సిటీ సెంటినరీ సెలబ్రేషన్స్ కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్న జె.రమణాజీ ఒక ప్రకటనలో తెలియజేశారు.



## మనసా ఆధ్వర్యంలో

# చలివేంద్రం ప్రారంభం

**మాడుగుల ఏప్రిల్ 7, జయ జయహే**

మానస సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మానస కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన చలివేంద్రం ను అమ్మ చారిటబుల్ ట్రస్ట్ అధినేత టౌన్ టిడిపి ప్రెసిడెంట్ మాడుగుల పుప్పాల లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ ఎండ కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ఈ కేంద్రం ప్రారంభించడం ఎంతో ఆనందం దాయకమైన విషయమని ప్రజలు దాహాన్ని తీర్చే కార్యక్రమం చాలా మంచిది అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రెటరీ పరమేశ్వర రావు,ఆఫీస్ ఇంచార్జ్ యలగాడ వెంకటేష్, మానస మహాలక్ష్మి మేనేజర్ కిలపర్తి విజయ సిబ్బంది దేవి, నాగమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. పక్షుల కోసం కూడా నీటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.




# వలస కార్మికులకు కేంద్రం శుభవార్త

## ఇక నుంచి 5 కెజీల రెండు సిలిండర్ల సరఫరా

**జయ జయహే**

వలస కార్మికులకు కేంద్రం ఊరట కలిగించింది. వారికి గ్యాస్ సరఫరాపై పెట్రోలియం మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వలస కార్మికులకు 5 కేజీల ఎఫ్‌టీఎల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా రెట్టింపు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ లేఖ రాశారు. ఓఎంసీల సహాయంతో పౌర సరఫరాల శాఖ ద్వారా గ్యాస్ పంపిణీ చేయాలని సూచించారు. ఎల్‌పిజి గ్యాస్ కొరత వల్ల దేశంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వలస కార్మికుల సంగతి సరేసరి. ఈ నేపథ్యంలో వలస కార్మికులని దృష్టిలో ఉంచుకుని రోజుకి 5 కేజల గ్యాస్ సిలిండర్ అడ్రస్ ప్రూఫ్ లేకుండా.. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి కొనుగోలు చేయవచ్చని ఇటీవల కేంద్రం ప్రకటించింది. ఐదు కేజీల గ్యాస్ సిలిండర్ సమీపంలో ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్ల దగ్గర అందుబాటులో ఉంటుందని పెట్రోలియం శాఖ తెలిపింది. తాజాగా మంగళవారం వలసకార్మికులకు ఇచ్చే గ్యాస్ సిలిండర్ల సంఖ్యను కేంద్రం డబుల్‌కి పెంచింది. అంటే వలస కార్మికులు రోజుకి రెండు ఐదు కేజీల ఎల్‌పిజి సిలిండర్లను కొనుగోలు చేసేందుకు మంత్రిత్వశాఖ వీలు కల్పించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు మంత్రిత్వశాఖ లేఖ రాసింది. మార్చి 21వ తేదీన రాష్ట్రాల చీఫ్‌లకు రాసిన లేఖలో వలస కార్మికులకు ఐదు కేజీ సిలిండర్‌లను ఓఎంసి (ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ)ల సహాయంతో ఇవ్వాలని లేఖ రాసింది. అయితే ఈ లేఖలో రాసిన దానికంటే 20 శాతం పరిమితికి మించి పెంచడం జరిగిందని, వలస కార్మికులకు సిలిండర్లను అందుబాటులో ఉంచాలని పెట్రోలియం శాఖ తాజాగా రాష్ట్రాలకు రాసిన లేఖలో పేర్కొంది.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com